జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 13 | హైదరాబాద్, నవంబరు 1 ఆదివారం 2020 | 8 పేజీలు | వెల : 5.00

## బిడ్డల్ని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉంటే...

# రాజకీయాలు చేశారు:మోదీ

**సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు 'యూనిటీ ఆఫ్ స్ట్యాచ్యూ" వద్ద నివాళులర్పించిన మోడీ**

**కరోనా సంక్షోభ వేళ దేశం మొత్తం ఐక్యంగా పోరాడింది**



అహ్మదాబాద్, అక్టోబరు 31: ఉక్కు మనిషి సర్దార్ వల్లభా భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ లోని 'యూనిటీ ఆఫ్ స్ట్యాచ్యూ" వద్ద నివాళులర్పించారు. 'రాష్ట్రీయ ఏకతా దివస్' ను పురస్కరించుకొని జరిగిన పోలీస్ పరేడ్‌లో ఆయన పాల్గొన్నారు. కరోనా సంక్షోభ వేళ దేశం మొత్తం ఐక్యంగా ఆ మహమ్మారితో పోరాడిందని.. అలాగే సర్దార్ పటేల్ కూడా దేశ ఐక్యత కోసం పోరాడారని మోదీ అన్నారు. కరోనా ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ప్రభావాన్ని చూపిందని, దేశ పురోగతిని కూడా ప్రభావితం చేసిందన్నారు. అయితే ఇంత క్లిష్ట పరిస్థితుల్లో కూడా దేశం తన సామాజిక బలాన్ని, శక్తిని ప్రదర్శించడం చూస్తుంటే చాలా ఆశ్చర్యకరంగా ఉందని ఆయన అన్నారు. 130 కోట్ల మంది భారతీయులు కోవిడ్ వారియర్స్ కు సత్కారాలు, గౌరవాలు అందించారని, అంతటి క్లిష్ట సమయంలో కూడా దేశం ఐక్యంగా తన శక్తిని చాటిందని పేర్కొన్నారు. సోమనాథ క్షేత్ర పునర్నిర్మాణ ప్రక్రియ ద్వారా దేశ సాంస్కృతిక గౌరవాన్ని తిరిగి తీసుకురావడానికి పటేల్ ఓ పెద్ద యజ్ఞాన్నే చేశారని, దానికి కొనసాగింపే రామ మందిర నిర్మాణమని అన్నారు. భవ్య రామ మందిర నిర్మాణాన్ని ఈ రోజు మనం చూస్తున్నామని అన్నారు. పుల్వామా దాడిని కొన్ని పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నాయని అన్యాపదేశంగా ప్రతిపక్షాలపై ఫైర్ అయ్యారు. "దేశానికి అంతపెద్ద గాయమైనప్పుడు వారు ఎలాంటి ప్రకటనలు చేశారో మనం చూశాం. (మిగతా.. 2లో..)

# కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాం:కేసీఆర్



హైదరాబాద్/జనగామ,అక్టోబరు 31: జనగామ జిల్లా కొడకండ్లలో కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టామని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. ఇవాళ కొడకండ్లలో రైతు వేదికలను కేసీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడా రైతులకు వేదికలు లేవని చెప్పారు. అమెరికా, యూరప్‌లో కూడా రైతులు నిరసనలు తెలియజేస్తూనే ఉంటారని అన్నారు. ఇప్పటి వరకు రైతులకు ఒక వ్యవస్థ అంటూ లేదన్నారు. 'రైతు వేదికలు నా కల. ఈ వేదికలు రైతులను సంఘటిత శక్తిగా మారుస్తాయి. త్వరలోనే భూ సమగ్ర సర్వే జరుగుతుంది. సంకల్పం గట్టిగా ఉంటే రైతు రాజ్యం వచ్చి తీరుతుంది. ధాన్యానికి ఎక్కువ ధర ఇస్తామంటే వద్దు తీసుకోమంటే బంద్ చేస్తారు. ఇతర దేశాల్లో ప్రభుత్వాలు సబ్సిడీలు ఇస్తాయి. మన దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తామంటే ఇవ్వనీయరు. కేంద్ర ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేదు. కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిపించాలి. రైతులు కూర్చుని మాట్లాడుకోడానికి ఒక వేదిక లేదు. కేంద్రం నిర్ధారించిన మద్దతు ధర కంటే ఎక్కువ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేయొద్దని ఎఫ్‌సీఐ అంటోంది' అని కేసీఆర్ చెప్పుకొచ్చారు.

ఏకైక రాష్ట్రం తెలంగాణే..

'తెలంగాణ రైతులు దేశంలో అగ్రగామిగా నిలవాలి. రైతులంతా వాస్తవాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ధాన్యం కొనుగోలు చేయట్లేదు. ధాన్యం కొనుగోలు చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ. గ్రామాల్లోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. త్వరలో కరోనా సెకండ్ వేవ్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కరోనా పీడ ఇంకా పోలేదు.. జాగ్రత్తగా ఉండాలి.

రైతు వేదిక ఒక ఆటం బాంబ్..

అద్భుతమైన శక్తి. ఏ పంట వస్తే లాభమో రైతు వేదికలే నిర్ణయించాలి. ప్రత్యేక అధికారుల్ని నియమించి రైతులకు సూచనలిస్తాం. 95శాతం రైతు వేదికలు ఇప్పటికే పూర్తయ్యాయి' అని కేసీఆర్ వెల్లడించారు.

రైతుబంధు ఆగదు..

'రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చే ఏకైక రాష్ట్రం మనది. నేను బతికి ఉండగా రైతుబంధు ఆగదు. (మిగతా.. 2లో..)

# దేశ సమగ్రత కోసం ఐక్యతా దివస్:కిషన్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబరు 31: తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 'సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా దేశమంతా ఏక్తా దివస్ నిర్వహిస్తున్నాం. దేశ సమగ్రత కోసం ఐక్యతా దివస్ నిర్వహిస్తున్నాం. దేశాన్ని చిన్నచిన్న సంస్థానాలతో బ్రిటీష్ వారు విచ్ఛిన్నం చేశారు. వీటిని దేశంలో కలిపిన మహనీయులు సర్దార్. భారత దేశంలో విలీనం కాము. అవసరమయితేపాకిస్తాన్‌తో కలుస్తామని అప్పట్లో కొన్ని సంస్థానాలు ప్రకటించాయి. (మిగతా.. 2లో..)




## తెలంగాణకేసీఆర్ కొండంత ఇస్తే... కేంద్రం గోరంతే ఇచ్చింది: హరీష్‌రావు



సిద్దిపేట,అక్టోబరు 31:దుబ్బాక ఉపఎన్నిక ప్రచారం జోరందుకుంది. అన్ని పార్టీల ముఖ్య నేతలంతా మకాంను దుబ్బాకకు మార్చారు. టీఆర్ఎస్ పార్టీ దుబ్బాకను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారం నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే నార్సింగ్ మండల కేంద్రంలో మంత్రి హరీష్‌రావు టీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఆసరా పెన్షన్లు రూ.30,423 కోట్లలో కేంద్రం ఇచ్చింది రూ.1,147 కోట్లు మాత్రమేనన్నారు. కేసీఆర్ కొండంత ఇస్తే... కేంద్రం ఇచ్చింది గోరంత మాత్రమేనన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్రం ఇవ్వడం లేదని హరీష్‌రావు పేర్కొన్నారు.

## దుబ్బాకలో కాంగ్రెస్ గెలుపు ఖాయం:ఉత్తమ్



సిద్దిపేట,అక్టోబరు 31: బీజేపీ రైతు వ్యతిరేక పార్టీగా నరేంద్ర మోదీ చరిత్రకు నాంది పలికారని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ అగ్రనేతలు సత్యగ్రహ, ఉపవాస దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక ఉప ఎన్నికల్లో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన ఉన్నత ఉద్యోగం, వ్యాపారం వదులుకొని పోటీ చేస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు తెలంగాణను దోచుకుంటున్నారని మండిపడ్డారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబం, బంధువుల పాలన నడుస్తుందని విమర్శలు గుప్పించారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాల్లో తిరిగామని, వారికి రావాల్సిన బకాయిలు ఇప్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికలో మద్యం, డబ్బు ప్రాభవం కొనసాగుతుందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు.

# వరద సాయం నిలిపివేత.. బాధితుల ఆగ్రహం

హైదరాబాద్, అక్టోబరు 31: ప్రభుత్వం ప్రకటించిన వరదసాయంపై గల్లీగల్లీలో లొల్లి ఊపందుకుంది. ఎక్కడ చూసినా తమకు పరిహారం అందలేదంటూ ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. అసలైన బాధితులను పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, ఖైరతాబాద్, సోమాజిగూడ, హిమాయత్‌నగర్ డివిజన్ల పరిధిలో ఈనెల 22 నుంచి వరద సాయం పంపిణీ ప్రారంభమైంది. అయితే అర్హులైన వారిని పక్కన బెట్టి ఇంటి యజమానులు, లీడర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు ఇలా తలా కొంచెం పంచుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రికార్డుల్లో రూ.10 వేలు ఇచ్చినట్లు రాసుకొని రూ.5 వేలే ఇస్తున్నారంటూ మరికొన్ని చోట్ల బాధితులు అధికారులను నిలదీస్తున్నారు. ఇంకొన్ని చోట్ల డబ్బు పంచి వెళ్లాక లీడర్లు వచ్చి అందులో రూ.3వేల దాకా వసూలు చేస్తున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గల్లీగల్లీలో నిలదీతలు, ఆందోళనలు

ఈ క్రమంలోనే వరద సాయాన్ని ప్రభుత్వం తాత్కలికంగా నిలిపివేయడంతో బాధితలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో గల్లీగల్లీలో నిలదీతలు, ఆందోళనలు చోటు చేసుకుంటున్నాయి. తమకు వచ్చే సొమ్మును కూడా కొందరు రానివ్వడంలేదని ఆందోళనలు దిగుతున్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే



కార్యాలయం వద్ద వరద బాధితుల ధర్నాకు దిగారు. సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. రూ.10వేలు వరద సాయం అందలేదని జీడిమెట్ల పీఎస్ వద్ద మహిళల బైఠాయించారు. దీంతో జీడిమెట్ల రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. అంబర్‌పేట్ ఎమ్మెల్యే వెంకటేష్ ఇంటి ముందు బస్తీవాసుల ధర్నా నిర్వహించగా.. కర్మన్‌ఘాట్‌లో వరద బాధితులు ధర్నాకు దిగారు.



# అమర పోలీసుల యాదిలో రక్తదాన శిబిరం

## జిల్లా ఎస్పి ఎం.నారాయణ




వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 1 (ప్రజాపాలన) : అమర పోలీసుల యాదిలో రక్త దాన శిబిరాన్ని నిర్వహించామని జిల్లా ఎస్పి ఎం.నారాయణ తెలిపారు. పోలీస్ విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు రక్షణ కల్పిస్తూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వీరోచితంగా సంఘ విద్రోహక శక్తులను ఎదుర్కొన్న పోలీస్ అమరుల త్యాగాలను స్మరిస్తూ వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయము నందు వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వారి చేత రక్త దాన శిబిరమును నిర్వహించామని అన్నారు. ఇట్టి కార్యక్రమము నందు జిల్లా ఎస్పి సంబంధిత వైద్యులు మాట్లాడుతూ రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, క్లిష్ట పరిస్థితులల్లో ,ఉన్నప్పుడూ ఆపదలో ఉన్న వారి ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. రక్త దానము చేయడములో అపోహాలు ఉండకూడదనీ, తీవ్రమైన వ్యాధుల నుండి గానీ అనుకోని సంఘటనలు జరిగినప్పుడు సరైన రక్తము లభించక ఎంతో మంది మరణించడము జరుగుతుంది అన్నారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి సామాజిక సేవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడటములో తమవంతు సహాయము చేస్తున్నవిషయములో చాలా సంతోషము వ్యక్తం చేశారు. అనంతరము జిల్లా ఎస్పి మరియు డిఎస్పి పరిగి,డిఎస్పి ఏఆర్, కోడంగల్ సిఐ, సిసిఎస్ ఇన్స్పెక్టర్లు రక్త దాన శిభిరములో పాల్గొని రక్త దానము చేశారు. రక్త దానము చేసిన వారికి తక్షణ శక్తి అందించే పండ్లు,పండ్ల రసాలు అంధించగా ఇట్టి రక్త దాన శిభిరములో మొత్తము 96 మంది నుండి రక్తము సేకరించడము జరిగిందని చెప్పారు. ఇట్టి కార్యక్రమములో పరిగి డిఎస్పి, డిఎస్పి ఏఆర్ , ఆర్ఐ ,పరిగి సిఐ ,వికారాబాద్ సిఐ ,కోడంగల్ సిఐ, సిసిఎస్ ఇన్స్పెక్టర్, డబ్ల్యూపిఎస్ సిఐ ,కోట్ పల్లి ఎస్ఐ నూతన ఎస్ఐ లు ,(%వీవఅ ఉ షశీఎవఅ%) మరియు జిల్లా పోలీసు సంఘము ప్రసేడెంట్ టి.అశోక్ గారు మరియు వైద్య సిబ్బంది అయిన %ాబజూస్% యాదయ్య, సౌమ్య ,భక్త వాత్సల్య ,సత్యనారాయణ గౌడ్ గార్లు సిబ్బంది తదితరులు పాల్గొనడము జరిగినది. అనంతరము దేశ మొట్టమొదటి హొూమ్ శాఖ మంత్రి స్వర్గీయ శ్రీ సర్దార్ వలభయ్ పటేల్ దేశ సమాఖ్యతా ,సమగ్రత ,ఐక్యత, దేశ అంతర్గత భద్రతను కాపాడటములో దీర్ఘ దృష్టి కలిగిన భాహు బాష వేత్త జయంతి ని పురస్కరించుకొని జిల్లా ఎస్పి గారు తన సిబ్బంది అందరితో తన వంతు కృషి గా ప్రతి ఒక్కరూ దేశ సమగ్రతను ,అంతర్గత భద్రతను కాపాడుతానని సిబ్బంది అందరి చేత ప్రతిజ్ఞ చేయించడము జరిగినదన్నారు. శనివారం పదవీ విరమణ పొందినటువంటి %వీణ%. నవజొద్దీన్, 1983 లో పోలీసు శాఖలోకి కానిస్టేబుల్ గా చేరి తన 37 సం,, 7 నెలలు తన సర్వీస్ కాలములో ఎటువంటి రిమార్క్ లేకుండగా ఈ రోజు హెడ్ కానిస్టేబుల్ గా తన పదవి విరమణ విషయములో జిల్లా ఎస్పి గారు %వీణ%. నవజొద్దీన్ సర్వీస్ విషయములో ఏ చిన్న రిమార్క్ లేకుండగా పదవి విరమణ పొందుతున్న విషయములో అభినంధిస్తూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి తప్పని సరిగా పదవి విరమణ ఉంటుంది కానీ పూర్తి ఆరోగ్యముతో ఉండి పదవి విరమణ పొందడము చాలా సంతోషము అనీ తెలియజేస్తూ %వీణ%. నవజొద్దీన్ గారికి శాఖ పరంగా రావలిసిన బెనిఫిట్స్ లను అంధించి జ్ఞాపికతో సత్కరించడము జరిగినది.

## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు మరువలేనివి



జగిత్యాల, అక్టోబర్ 31 (ప్రజపాలన): జగిత్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ని ంధ్ు ఁ శర్మ మాట్లాడుతూ విధి నిర్వహణలో అందరి మన్ననలను అందుకొని పదవీ విరమణ పొందిన సారంగాపూర్ ఎస్ఐ శీలం రాజయ్య ఏఆర్ఎస్ఐ ఎండి కలిముద్దీన్ లను శాలువా పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకరణమని పోలీస్ వృత్తి ద్వారా న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం కలుగుతుందన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీవిరమణ తప్పదని అన్నారు. సుమారు 37 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఎస్ఐ రాజయ్య 31 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన కలిముద్దీన్ సేవలను గుర్తు చేస్తూ వారి అనుభవం సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. సురేష్ కుమార్ డీఎస్పీ వెంకటరమణ రూరల్ ఇన్స్పెక్టర్ రాజేష్ వామన మూర్తి మరియు రిటైర్మెంట్ అయిన వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి తహశీల్దార్ యమ్.ఎ.రాజు నివాళి



భద్రాద్రికొత్తగూడెం, అక్టోబర్ 3 1 (ప్రజాపాలన) :అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని స్థానిక రెవెన్యూ శాఖ కార్యాలయంలో ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా తహశీల్దార్ యమ్. ఎ రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 'ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా వారి స్మృతికి నివాళులు అర్పిస్తున్నాను. మహోన్నత ఇతిహాసమైన రామాయణ ద్వారా శ్రీరాముని పావన చరితాన్ని మనకు తెలియజేసిన వారి తత్వబోధ మనల్ని వేలైన మార్గంలో ముందు నడిపించాలని ఆకాంక్షిస్తున్నాను'అని ప్రసంగించారు అనంతరం మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల కవి. శ్లోకమనే ప్రక్రియను కనుగొన్నాడు. ఈయన్ని సంస్కృతభాషకు ఆదికవిగా గుర్తిస్తారు. ఇతని తండ్రి ప్రచేతనుడు ( %ాతీఖఎష్ట్రఖ%) అందుకు వాల్మీకి ప్రాచేతసుడు గా ప్రసిద్ధి పొందాడు. అటవీ తెగకు చెందిన వాడు. వల్మీకము (పుట్ట) నుండి వెలుపలికి వచ్చిన వారు కావున వాల్మీకి. మరామరా అని తపస్సుచేసిన వారు కావున మహర్షి, రెండు కలుపుకుని వాల్మీకి మహర్షి అయ్యాడు. రాముడి జీవితచరిత్రను రామాయణముగా మహాకావ్యరచన చేసి ఆదికవి అయ్యాడు. ఆది కావ్యం రామాయణ కావ్యాన్ని 24వేల శ్లోకాలతో 7 కండాలుగా లిఖించిన గ్రంథ కర్త. రామాయణంలో మొత్తం 24వేల పద్యాలు ఉంటాయి. సంస్కృతంలో పద్యాలను రచించడం రామాయణంతోనే ప్రారంభమైందంటే దానికి కారణం మహా ఋషి వాల్మీకినే చెప్పుకోవాలి. శ్రీరాముడి కుమారులైన లవ, కుశలకు పద్యారూపంలో ఉన్న రామాయణాన్నే వాల్మీకి పాటగా నేర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక రెవెన్యూ సిబ్బంది బూరుగు కృష్ణారావు, భీమ్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాం:కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

వీఆర్వో వ్యవస్థను రద్దు చేశాం.. వారిపై నాకు వ్యక్తిగత కోపంలేదు. రైతులకు భూమి విషయంలో సంపూర్ణ రక్షణ రావాలి. అనుభవదారు మూడేళ్లు ఉంటే భూమిపై హక్కులు వస్తాయి. కౌలుకు ఇవ్వడం అంటే కిరాయికి ఇవ్వడమే. నిజాం రాజుల తర్వాత ఎవరూ భూసర్వే చేయలేదు. తెలంగాణలో రైతు రాజ్యం వచ్చి తీరుతుంది' అని కేసీఆర్ తెలిపారు.

## దేశ సమగ్రత కోసం ఐక్యతా దివస్:కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

నిజాం మరో అడుగుముందుకేసి ఐక్యరాజ్యసమితిలో కూడా విడిగా ఉంటామని దరఖాస్తు చేసుకున్నాడు. రజాకార్లతో తెలంగాణ ప్రజలు, హిందువులపై, మహిళలపై దాడులు చేసి రక్తపాతం సృష్టించారు. సర్దార్ ఆనాడు తెలంగాణ ప్రజలకు స్వంతంత్రం కల్పించేందుకు పోలీస్ యాక్షన్ ప్రకటించారు. ఏడాది తర్వాత తెలంగాణ భారతదేశంలో విలీనమై జాతీయ జెండా ఎగిరింది. తెలంగాణ ప్రజలు దేవుడిలా చూసుకునే సర్దార్‌ను టీఆర్ఎస్ సర్కార్ విస్మరించింది. టీఆర్ఎస్ పార్టీ నాయకులు మజ్లిస్ కనుసైగల్లో పాలన చేస్తూ.. వారి మోచేతి నీళ్లు తాగుతున్నారు. తెలంగాణ ప్రజలు సర్దార్ చేసిన సాయాన్ని ఎప్పటికీ మర్చిపోరు. పటేల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి. తెలంగాణ విమోచన దినోత్సవంను పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ నిర్వహించాలి. ఆగస్టు 15, జనవరి 26 తరహాలోనే సెప్టెంబర్ 17ను జాతీయ పండుగలా నిర్వహించాలి. ఇప్పటికైనా టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులకు లెంపలేసుకొని సెప్టెంబర్‌ను జాతీయ పండగలా నిర్వహించాలి' అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రజలంతా ఐక్యంగా ముందుకెళ్లేందుకే ఏక్తా దివస్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'పటేల్ దేశం కోసం, ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారు. నిజాం మెడలు వంచిన వ్యక్తి సర్దార్. పటేల్ లేకపోతే తెలంగాణకు స్వంతంత్రం వచ్చేది కాదు. సెప్టెంబర్ 17ను అధికారికంగా జరపాలని చెబుతున్నా ప్రభుత్వం ఖాతరు చేయడం లేదు. తెలంగాణ కోసం, ప్రజల ఆకాంక్షల కోసం ఏర్పడిన పార్టీ ఏం చేసిందో అందరికీ తెలుసు. సెప్టెంబర్ 17ను గురించి ప్రజలకు తెలపాల్సిన అవసరం ఉంది. ఈ రోజైనా కేసీఆర్ సర్దార్ పటేల్‌కు నివాళులర్పించాలి. ఆయన స్ఫూర్తితో తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుతా అని చెప్పాలి. బీజేపీ నాయకులు, కార్యకర్తలు సర్దార్ ఆశయాలు నెరవేర్చేందుకు ఆయన స్పూర్తితో అఖండ భారత నిర్మాణం కోసం ముందుకెళ్తాం' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



జన్నారం అక్టోబర్ 31 (ప్రజా పాలన) :మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 36వ వర్ధంతిని మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మర్చిపోలేని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోర్లకుంట ప్రభుదాస్ అన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పసి ఉల్లా ఖాన్ టౌన్ ప్రెసిడెంట్ భాస్కర్ గౌడ్ నాయకులు మోహన్ రెడ్డి ముత్యం రాజన్న ఇంద్రయ్య నర్సింగరావు తుమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నాలకు సున్నమే - పంట నష్టంపై ప్రభుత్వం మౌనం



మెట్ పల్లి ,అక్టోబర్ 31(ప్రజాపాలన): సన్నరకం ధాన్యానికి 2500 రూపాయలు మద్దతు ధర చెల్లించడంతో పాటు, తెగుళ్ళతో పంట నష్టపోయిన తోటి రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని మెట్ పల్లి మండలం మెట్ల చిట్టపూర్ గ్రామంలో రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టిన రైతులు.తెలంగాణ పాలకుల నిర్లక్ష్యం అన్నదాతల పాలిట శాపంగా మారింది. రైతును రాజును చేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా వానాకాలం సీజన్ నుంచి నియంత్రిత పంటల సాగు విధానాన్ని ప్రవేశపెట్టింది. డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తేనే మంచి మద్దతు ధరను పొందగలమంటూ సీఎం కేసీఆర్ రైతులకు హామీనిచ్చారు. సాక్షాత్తూ సీఎం కేసీఆర్ నియంత్రిత పంటలను సాగు చేయాలని చెప్పడంతో రైతులంతా అదే పనిచేశారు. అదే మాటను క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం ధంకా బజాయించి చెప్పింది. చేతికొచ్చిన వరి పంట దోమపోటు సోకడంతో మందులు పిచికారీ చేసినా ఫలితం లేకపోవడం, దీనికి తోడు ఇటీవల కురిసిన వర్షాలకు పంట నెలకొరగడంతో పెట్టుబడి కూడా వచ్చేలా లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## దుబ్బాక ఉప ఎన్నిక ప్రచారంలో వెల్గటూర్ బీ.జేపీ నాయకులు



వెల్గటూర్, అక్టోబర్ 31 (ప్రజాపాలన) : శనివారం రోజున ధర్మపురి బి.జె.పి ఇన్చార్జి కన్నాం అంజయ్య ఆధ్వర్యంలో దుబ్బాక ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బి.జే.పి అభ్యర్థి రఘునందన్ రావ్ మద్దతుగా ప్రచారం నిర్వహించాడనకి వెళ్లిన వెల్గటూర్ బి.జే.పి నాయకులు. ఈ కార్యక్రమంలో బి.జె.పి జిల్లా కార్యవర్గ సభ్యులు గుంత సంతోష్ కుమార్, సీనియర్ నాయకులు బండారి రాజేందర్, మాజీ మండల అధ్యక్షులు సంకోజు తిరుమలచారి మండల ప్రధాన కార్యదర్శి రాయిల్ల రాజు, మండల కోశాధికారి ధర్మాజి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డల్ని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉంటే...

# రాజకీయాలు చేశారు:మోదీ

(మొదటి పేజీ తరువాయి)

అనభ్యకరమైన విషయాలు మాట్లాడారు. ఆ సమయంలో నేను వివాదాస్పద ప్రకటనలు చేయకుండా మౌనంగా ఉండిపోయాను.ఆ మాటలతో నేను చాలా బాధపడ్డా. దాయాది పాకిస్తాన్ ఉచ్చులో ఎవరూ పడకూడదని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నా.'' అని మోదీ చురకలంటించారు. అంతటి క్లిష్ట సమయంలో కూడా రాజకీయాలు చేసిన వారిని దేశం ఎన్నటికీ మరిచిపోదని హెచ్చరించారు. పార్లమెంట్‌లో ఓరకంగా ప్రమాణం చేస్తారని, కానీ ఆయా పార్టీల నిజమైన స్వరూపం ఆ సమయంలో బయటపడిందని, స్వార్థ రాజకీయాల కోసం ఎంత దూరమైన వెళ్లగలరన్నది నిరూపితమైందని మోదీ నిప్పులు చెరిగారు. దేశ భద్రతను దృష్టిలో పెట్టుకుని, జవాన్ల మనోబలాన్ని దెబ్బతీసే రాజకీయాలు చేయవద్దని రాజకీయ పక్షాలను విజ్ఞప్తి చేశారు. ఆయా పార్టీల స్వార్థ రాజకీయాల కోసం వారికి తెలిసో, తెలియకో దేశ వ్యతిరేక శక్తుల చేతిలో పావులుగా మారకూడదని మోదీ పిలుపునిచ్చారు.జమ్మూ కశ్మీర్ లో శాంతిని నెలకొల్పడం ద్వారా అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతోందని, అభివృద్ధి అనేక కోణాల్లో జరుగుతోందని అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలన్నీ ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అశాంతి వల్ల గానీ, ఉగ్రవాదం వల్ల కానీ ఏ ఒక్క దేశమూ లాభం పొందిన దృష్టాంతాలు లేవని పేర్కొన్నారు. భారత దేశం ఎప్పటికీ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

**'సీ ప్లేన్' సర్వీసును ప్రారంభించిన ప్రధాని మోదీ**

సర్దార్ సరోవర్ నుంచి సబర్మతీ రివర్ ఫ్రంట్ వరకూ 'సీప్లేన్' సర్వీసును ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. సీప్లేన్ సర్వీసు ద్వారా ఈ ప్రాంతం టూరిజం బాగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "సర్దార్ సరోవర్ డ్యాం నుంచి సబర్మతీ రివర్ ఫ్రంట్ వరకూ సీప్లేన్ సర్వీసును ప్రారంభించుకున్నాం. స్టాచ్యూ ఆఫ్ యూనిటీని చూడడానికి ప్రజలు ఈ సేవలను కూడా వినియోగించుకోవచ్చు. ఈ సేవలు ఈ ప్రాంతంలోని టూరిజాన్ని బాగా బలోపేతం చేస్తాయి. నేడే వాల్మీకి జయంతి కూడా. ఈ రెండూ యాదృచ్ఛికంగానే వచ్చాయి. సాంస్కృతిక ఐక్యతను ఈ రోజు మనం చూడొచ్చు. ఈ రోజు మనం అనుభవిస్తున్న శక్తిమంతమైన భారతాన్ని వాల్మీకి కొన్ని శతాబ్దాల కిందటే చేశారు." అని మోదీ తెలిపారు.

**ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికార పరిరక్షణకు భారత్ సిద్ధం**

భారత భూభాగంపై కన్నేసే శత్రువులకు ధీటైన సమాధానం ఇచ్చే శక్తి దేశ సైనికులకు ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికార పరిరక్షణ, ప్రతిష్టను కాపాడేందుకు భారత్ పూర్తి సన్నద్ధంగా ఉందని పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంత్యుత్సవం సందర్భంగా గుజరాత్‌లో ప్రధాని మాట్లాడుతూ... 'సరిహద్దుల విషయంలో ఇండియా తీరు, విధానం మారింది. మనపై చెడుతలంపుతో కన్నేసే వారికి సమర్థవంతంగా బదులు చెప్పేందుకు మన సాహస సైనికులు సర్వ సన్నద్ధంగా ఉన్నారు. మన సరిహద్దుల్లో భద్రతా సామగ్రి, మౌలిక వసతుల కల్పన గతంలో ఎన్నడూ లేనంత పటిష్టంగా ఉంది' అని మోదీ స్పష్టం చేశారు.కొన్ని శక్తులు బహిరంగంగా ఉగ్రవాదానికి మద్దతుగా నిలవడం ప్రపంచ శాంతి, మానవత్వానికి భంగకరమని అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోందని అన్నారు. ఉగ్రవాదానికి సాయం చేస్తూ, ప్రోత్సహిస్తున్న శక్తులను అన్ని దేశాలు, ప్రభుత్వాలు, అన్ని వర్గాలు సమష్టిగా మట్టికరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రధాని అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాలని, ఉగ్రవాదం, హింసతో ఏ దేశం లబ్ధి పొందకుండా చూడాలని అన్నారు.పుల్వామా దాడిలో భద్రతా సిబ్బంది త్యాగాలను తాము ఎన్నటికీ మరువమని, దీనిపై కొందరికి ఏమాత్రం విచారం లేదని అన్నారు. వీరు కేవలం రాజకీయాలు చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాల రీత్యా ఇలాంటి రాజకీయాలు చేయవద్దని వారిని తాను కోరుతున్నానని అన్నారు. పొరుగు దేశం పుల్వామా దాడిలో నిజం ఏమిటో ఒప్పుకుందని, తద్వారా ఈ ఘటనను రాజకీయం చేయాలనుకున్న వారి నిజస్వరూపం బయట పడిందని మోదీ విమర్శించారు. కోవిడ్ మహమ్మారిపై 130 కోట్ల మంది భారతీయులు సమష్టి పోరాటం చేశారని ప్రధాని ప్రశంసించారు. అసాధారణ రీతిలో స్పందిచారని అన్నారు.

గుజరాత్‌లో టూరిజం అభివృద్ధిపై మాట్లాడుతూ, సర్దర్ సరోవర్ నుంచి సబర్మతి రివర్‌ఫ్రంట్ వరకూ సీప్లేన్ సర్వీసు మొదలవుతోందని, ఇది రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి మరింత దోహదపడుతుందని అన్నారు. ఉద్యోగాల కల్పనలో గిరిజనులకు సమప్రాధాన్యం లభిస్తుందని చెప్పారు. రాష్ట్రం సాధిస్తున్న ప్రగతికి గాను గుజరాత్ ప్రభుత్వాన్ని, రాష్ట్ర ప్రజలను అభినందిస్తున్నానని అన్నారు.'జంగిల్ సఫారి పార్క్, ఏక్తా మాల్, చిల్డ్రన్స్ న్యూట్రిషియన్ పార్క్, ఆరోగ్య వ్యాన్ వంటి కొంత ప్రదేశాలను కెవడియాలో ప్రాంభించాం. రాబోయే రోజుల్లో 'మా నర్మదా' ప్రాంతం దేశంలోనే కాకుండా ప్రపంచ పర్యాటక చిత్రపటంలో చోటుచేసుకుంటుంది' అని ప్రధాని అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా కూడా ప్రజలకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు.

# పల్లె ప్రగతి పనులను తనిఖీ చేసిన క్వాలిటీ కంట్రోల్ అధికారి కే.ప్రసాద్




వెల్గటూర్, అక్టోబర్ 31 (ప్రజాపాలన). : వెల్గటూర్ మండలంలోని ముత్యానూర్, కొండాపూర్ గ్రామాలలో గత పల్లె ప్రగతి పనులను ఆకస్మికంగా శనివారం రోజున రాష్ట్రస్థాయి క్వాలిటీ కంట్రోల్ అధికారి కె. ప్రసాద్ తనిఖీ చేసినారు. ముత్యానూర్ గ్రామంలోని అంగన్వాడి మొదటి కేంద్రాన్ని తనిఖీ చేసి పౌష్టికాహారం ఏ విధంగా ఇస్తున్నారు. బాలామృతం కోడిగుడ్లు పాలు పంపిణీ చేసే విధానం మరియు పరిశుభ్రత అంగన్వాడి టీచర్ జక్కా పురం రుక్మిణి మరియు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వైకుంఠధామం పనులను పార్కును మరియు పల్లె ప్రగతి లో నాటిన మొక్కల స్థితిగతులను సంరక్షణ వివరాలను తనిఖీ చేసినారు. మురుగునీటి కాలువల పరిశుభ్రత నిర్వహణ ప్రతి అంశమును స్వయంగా పరిశీలించి గ్రామస్తులు నడిగి వెంట వెంట రికార్డులను తయారు చేసేసి ఆన్లైన్లో రికార్డులను తయారు చేసినారు. గ్రామంలోని పాఠశాల నిర్వహణ కరోణ సమయములో విద్యార్థుల స్థితిగతులు మరియు సి.సి రోడ్ల నిర్మాణం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుమల తిరుపతి, ఏ.పీ.వో అనిల్, టి.ఏ సురేష్, రజిత,కార్యదర్శి చందన వెణి అజిత్ కుమార్, గొల్ల సత్యం, అంగన్వాడి ఉపాధ్యాయురాలు రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత భారత ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి



వెల్గటూర్, అక్టోబర్ 30 (ప్రజాపాలన) : వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మెరుగు మురళి గౌడ్ ఆధ్వర్యంలో దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని శనివారం రోజున చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, యువ నాయకులు గండ్ర శ్రీకాంత్ రావు, బందెల ఉదయ్, మెరుగు నరేష్ గౌడ్, గుమ్ముల వెంకటేష్, తిరుమలేష్, ప్రవీణ్, రాజశేఖర్, సంతోష్, శశి,సాయి, రాజ్, కుమార్, రాజు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధిష్టానం బలపరిచిన టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపే లక్ష్యంగా నాయకులు పని చేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. శనివారం జగద్గిరిగుట్ట డివిజన్లో పూర్తి చేసిన పట్టభద్రుల ఓటర్ నమోదు పత్రాలను చింతల్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలన్నారు. డిగ్రీ, లేదా ఏదైనా డిప్లొమా పూర్తి చేసిన వారు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి, నాయకులు వేణుయాదవ్, చౌడ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏ గ్రామంలోను కుల వివక్ష ఉంకూడదు:ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్







కొల్చారం,అక్టోబర్ 31 (ప్రజా పాలన) : మండల కేంద్రంలోని పోతంశెట్టి పల్లి గ్రామంలో ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్, డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో కుల వివక్ష ఉండకూడదని సమావేశం ఏర్పర్చామని చెప్పారు. దీనికి గ్రామంలోని ప్రజలు ఎస్సై అడిగిన సమాధానానికి గ్రామంలో కులమనే వివక్షత గ్రామంలో ఎక్కడైనా ఉందా అని అడిగిన సమాధానానికి అటువంటి వివక్షత మా గ్రామంలో ఏమీ లేదని వరుసలతో పిలుచుకుంటున్నమని వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ గడ్డమీది నాగరాణి నర్సింలు, ఎం పి టి సి భాగ్యలక్ష్మి సిద్ధిరాములు, మాజీ సర్పంచులు చిట్యాల యాదయ్య, కొమ్ముల యాద గౌడ్, గ్రామస్తులు సంజీవులు, నరసింహులు, కిషన్, రాములు, పద్మయ్య, డ్వాక్ర మహిళలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆది కవి వాల్మీకి జయంతి:నివాళులర్పిస్తున్న కలెక్టర్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన): ఆదికవి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆదికవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, డిఆర్ ఓ కదం సురేష్, డి ఎం హెచ్ వో బాలు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పూల బోయిన మొండయ్య, జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు కవ్వాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు టీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన) : వరద ముంపు ప్రాంతాలలో దెబ్బతిన్న ప్రతి ఇంటికి టీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజలు చింతల్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి తాము వరదల వల్ల ఎదుర్కొన్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకవచ్చారు. దీంతో స్పందించిన ఆయన మాట్లాడుతూ వరద ప్రభావంతో ఇండ్లు కూలిపోయిన వారికి, పాక్షికంగా దెబ్బతిన ఇండ్ల మరమ్మతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. భాధితులెవ్వరూ ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. వివరాల కోసం వచ్చిన అధికారులకు ప్రజలు సహకరించాలని, న్యాయబద్ధంగా ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం అందుతుందన్నారు.

## పట్టణ ప్రాంతాల వీధి విక్రయదారుల రుణాల పంపిణీ





బాలాపూర్ : ప్రజాపాలన : మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా ఆనంద్ ఫంక్షన్ హాల్ లో మీర్పేట్ మున్సిపల్మేయర్ డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో తెలంగాణ పట్టణ ప్రాంతల వీధి విక్రయ దారుల రుణాల పంపిణీ. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ..... విధి వీధి ప్రాంతాల మహిళలకు వారి ఉపాధి కొరకు ప్రభుత్వము ఎన్నో సౌకర్యాలు కల్పించారు. సీఎం స్వా నిధి రుణాలు మంజూరు, ఆన్లైన్లో చెల్లింపులపై అవగాహన వినియోగం, ఫోన్ పే వారిద్వారా క్యూ ఆర్ కోడ్స్ ఏర్పాటు, అతి చిన్న మొత్తంలో బదిలీ కార్యక్రమం (ఒక్కపైసా) రూపే కార్డు పై అవగాహన మరియు మంజూరు, ఇలాంటి సంక్షేమ పథకాలు ఎన్నో మహిళలకు కల్పిస్తున్న ప్రభుత్వం మన టిఆర్ఎస్ పార్టీ అని కొనియాడారు. ఇప్పుడు మహిళలకు స్ట్రీట్ వెండర్ రుణాలు 30 లక్షలు రుణాల చెక్కులు పంపిణీ చేశారు. మొదట విడతగా 12 లక్షల 50 వేలు పట్టణ ప్రాంతాల వీధి విక్రయ దారుల రుణాలు వారి అకౌంట్ లో పడిపోతాయి నీ, డిప్యూటీ మేయర్, బ్యాంకు అధికారులు మహిళలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ముదావత్ దుర్గ దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు, టిఆర్ఎస్ అధ్యక్షులు ముద్దుల లావణ్య బీరప్ప, ఏనుగు అనిల్ కుమార్ యాదవ్, సిద్దుల చిన్న బీరప్ప, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు భూపాల్ రెడ్డి, ఇంద్రావత్ రవి నాయక్, ఇతర కార్పొరేటర్లు , కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపీటీసీ లు, టిఆర్ఎస్ అభిమానులు నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదికవి మహర్షి వాల్మీకి జీవితం ప్రజలకు మార్గదర్శకం

**జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 31, ప్రజాపాలన.రామాయణ మహాగ్రంథ రచయిత, సంస్కృత భాషకు ఆదికవిగా ప్రసిద్ధి పొందిన మహర్షి వాల్మీకి జీవితం అందరికి మార్గదర్శకమని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన నమావేశ మందిరంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఒక దొంగగా జీవితం మొదలుపెట్టి రామాయణ రచనతో మహర్షిగా మారిన వాల్మీకి జీవితం ఆదర్శప్రాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి సురేష్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి రవీందర్ రెడ్డి జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపివో వెంకటయ్య సేవలు అభినందనియం



బీరుపూర్, అక్టోబరు 31 (ప్రజపాలన): బీరుపూర్ మండల్ పంచాయతీ అధికారి పిల్లి వెంకటయ్య పదవీ విరమణ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవిరమణ తప్పనిసరి వెంకటయ్య ప్రభుత్వ అధికారిగా అంకిత భావంతో పని చేసి ప్రభుత్వనికి గ్రామ అభివృద్ధికి ఎనలేని సేవలు కృషి చేసిన వెంకటయ్య గారికి నాయకులు అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఎంపీపీ మసర్తి రమేష్ వైస్ ఎంపీపీ బలుమురి లక్ష్మణ్ రావు డిపివో శేఖర్ ఏపిడి సంధ్యారాణి డిఎల్పివో ప్రభాకర్ ఎంపీడీవో మల్లారెడ్డి సారంగాపూర్ ఎంపీడీఓ జె. పుల్లయ్య ఏపిఓ రాజేందర్ నాయకులు పాత రమేష్ ముక్క శంకర్ నల్ల మహిపాల్ రెడ్డి అజ్మీరా ప్రభాకర్ ఘర్షకుర్తి రమేష్ గుడిసె జితేందర్ సుంచు నరేందర్ బోడ సాగర్ అనీల్ చిక్రం మారుతి రంగు లక్ష్మణ్ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారు





కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన) : మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా గాజులరామారం చౌరస్తాలోని ఆమె విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



జన్నారం అక్టోబర్ 31 (ప్రజా పాలన) :మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 36వ వర్ధంతిని మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మర్చిపోలేని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోర్లకుంట ప్రభుదాస్ అన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పసి ఉల్లా ఖాన్ టౌన్ ప్రెసిడెంట్ భాస్కర్ గౌడ్ నాయకులు మోహన్ రెడ్డి ముత్యం రాజన్న ఇంద్రయ్య నర్సింగరావు తుమ్మల రమేష్ పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరాగాంధి వర్దంతి




జగిత్యాల, అక్టోబర్ 31(ప్రజపాలన): జగిత్యాల దేశం కోసం ప్రాణాలర్పించిన వీరనారీ భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అని జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం అన్నారు. జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా జరిపారు. కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇంటినుంచి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వరకు చేరుకొని పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశంలో పెదాలు ఉండకూడదనే ఉద్దేశంతో గరీబీ హటావో నినాదం చేపట్టిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అన్నింటిని ప్రయివేట్ చేస్తున్నాయని దుయ్యబట్టారు. 29సూత్రాల కార్యక్రమం బ్యాంకుల జాతీయకరణ రాజభరణాల రద్దు సాగునీటి రంగాన్ని ప్రోత్సహించడానికి ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి రైతుల హృదయాల్లో నిలిచిపోయిన మహనీయురాలు ఇందిరాగాంధీ అని అన్నారు. రాబోయే రోజుల్లో దేశం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడానికి కార్యాకర్తలు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. జగిత్యాల మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కల్లపెల్లి దుర్గయ్య మాట్లాడుతూ దేశ సమగ్రత సమైక్యత కోసం ఇందిరాగాంధీ పాటుపడ్డారన్నారు. దేశ అభివృద్దే ధ్యేయంగా ఇందిరాగాంధీ పనిచేసి ప్రపంచంలో శాశ్వతంగా పేరు నిలిచేలా కృషిచేశారని తెలిపారు. పేదలకోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మన్సూర్ అలీ కౌన్సిలర్ నక్క జీవన్ కాంగ్రెస్ నాయకులు తాటిపర్తి దేవేందర్ రెడ్డి బండ భాస్కర్ రెడ్డి గాజుల రాజేందర్ రమేష్ బింగి రవి పుప్పాల అశోక్ అల్లాల రమేష్ రావు కట్ట శివకుమార్ బాపురెడ్డి మహిపాల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలో సర్దార్ పటేల్ వాల్మీకి జయంతి



జగిత్యాల, అక్టోబరు 31 (ప్రజపాలన): జగిత్యాల పట్టణం కొత్త బస్టాండ్ చౌరస్తా లో పురాపాలక సంఘం ఆద్వర్యంలో అధికారికంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ సంధర్భంగా ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా సర్ధార్ వల్లభాయి గారి జీవిత చరిత్ర గురించి వారి ఐక్యత మరియు పోరాట గూర్చి దేశం మొత్తం ఏకాం చేసిన ఉక్కు మనిషి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ బోగ శ్రావణి కమిషనర్ మారుతి ప్రసాద్ వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ తెరాస గట్టు సతీష్ కౌన్సిల్ సభ్యులు నాయకులు మున్సిపల్ అధికారులు సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటర్ నమోదును విస్తృతంగా చేపట్టాలి



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన) : పట్టభద్రుల ఓటర్ నమోదును విస్తృతంగా చేపట్టాలని టిఆర్ఎస్ యువ నాయకులు కె.పి.విశాల్‌గౌడ్ అన్నారు. శనివారం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వీరాస్వామినగర్ కాలనీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ పూర్తి చేసిన ఓటర్ నమోదు పత్రాలను ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశోక్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 1, నవంబరు 2020

# దుబ్బాక నూతనాధిపతి ఎవరో..?

నేడు ప్రపంచవ్యాప్తంగా శీతాకాలం సైతం వేసవికాలాన్ని తలపించేలా రాజకీయంగా వాడివేడి వాతావరణం అలుముకొని ప్రపంచ దేశాల దృష్టి మొత్తం అగ్రరాజ్యానికి నూతన అధిపతి ఎవరబ్బా అంటూ తలలు పట్టుకొని ఆందోళనలు చెందుతుంటే మనదేశ ప్రజల దృష్టి మాత్రం దుబ్బాక నూతన అధిపతి ఎవరబ్బా అని ఆందోళనలు చెందుతున్నారు. ప్రపంచ అగ్రరాజ్య అధిపతి ఎన్నిక కంటే దుబ్బాక ఉపఎన్నికల అధిపతి ఎన్నికె విశేష ప్రాచుర్యం పొందుతుందంటే ఆశ్చర్యచెందాల్సిన విషయం.కారణం దుబ్బాక ఉపఎన్నికల్లో నెలకొంటున్నా పరిస్థితులు, జరుగుతున్నా సంఘటనలు. ఎన్నిక ఏదైనా తమదే పై చేయి అంటూ కారు (సర్కారు).చెయ్యి ఏదైనా చక్రం తిప్పే సత్తాగల నాయకులు మావైపు ఉన్నారంటూ కాంగ్రెసు, తెలంగాణ వ్యాప్తంగా సంస్కృతి (కాషాయ) ఉనికి వికసింపచేయాలని కమలదళం. ఇలా ఎవరికి తోచినట్లువారు నోటికి ఎంతోస్తే అంతా, నేనంటే నేను అంటూ కయ్యానికి కాలు దువ్వుతూ జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థల దృష్టిని దుబ్బాక వైపు ఆకర్షిస్తున్నాయి. దుబ్బాక ఉపఎన్నికలు దేశవ్యాప్తంగా ఇంత ప్రముఖ్యతను సంతరించుకోడానికి కారణం.? అసలు దుబ్బాకలో ఎం జరుతోంది.? కాస్త విపులంగా పరిశీలిద్దాం...!

తెలంగాణ అధికార పార్టీ తెరెసా 2014లో ప్రత్యేక రాష్ట్రం సాధించామనే నినాదంతో దుబ్బాకలో తన జెండా ఎగురవేసింది.2019లో జరిగిన ఎన్నికల్లో సంక్షేమ పథకాలు, ఆర్థిక అభివృద్ధే దేయంగా మరోమారు ఆ ప్రాంతంపై తనపట్టుని సాధించి అధికారానికి సుస్థిర చేసుకుంది. అయితే దుబ్బాక నియోజకవర్గం నుండి రాష్ట్ర అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న తెరాస ఎమ్మెల్యే అభ్యర్థి సోలిపేట రామలింగరెడ్డి హఠత్మరణంతో ఆ పార్టీకి తీరని లోటు ఏర్పడిందనే చెప్పాలి. దాంతో దుబ్బాక నియోజకవర్గనికి ఉపఎన్నికలు రావడం జరిగింది. ఇక ఆప్రాంతంలో అధికార ప్రతిపక్షపార్టీల హొరాహొరీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలకారణంగ ఆ నియోజకవర్గంలో పండుగ వాతావరణం అలుముకొవడం జరిగింది. ఇక ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా డబ్బులు పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు రావడం. పెద్ద ఎత్తుననగదు లభ్యం కావడం. ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడం లాంటి అంశాలు జాతీయ అంతర్జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించయని చెప్పాలి. ఇకకాసేపు అధికార పార్టీ సంగతి కాస్త పక్కనపెడితే, ఈ దుబ్బాక ఉపఎన్నికలు వివిధ పార్టీలు అధికారం ఎందుకంత ప్రత్యేకతను చూపుతున్నాయి. గెలుపుకోసంఎందుకంత ఉత్సాహన్నీ ప్రదర్శిస్తున్నాయి. వాటికి బలాన్ని చేకూర్చే అంశాలేంటో ఓసారి పరిశీలిద్దాం.దుబ్బాక నియోజకవర్గం సిద్దిపేట జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గాల్లో ఒకటి. ఈ జిల్లాకు చెందిన నాలుగు నియోజకవర్గాలు మొత్తం గులాబీ మాయమైనవి. అంతేకాకుండా ఈ జిల్లానుండి రాష్ట్ర అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న తెరాస అభ్యర్థి, రాష్ట్ర ఆర్థికమంత్రి అయిన టీ హరీశ్ రావుది కూడా సిద్దిపేట కావడం విశేషం.గులాబీకి కంచుకోటగా మారిన సిద్దపేటపై తమదైన ముద్రవేసి జెండాను ఎదురవేయాలని ప్రతిపక్షా పార్టీలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ సందర్భంగా గత 2014 నుండి నేటి వరకు తెరాస ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు, అభివృద్ధి పేరుతో తెరాస ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతున్నదనే నినాదాలతో పాటు ఉపాధి కల్పన విషయంలో నిరుద్యోగ యువతలో ప్రభుత్వంపై నెలకొన్న అసమ్మతి తమకు అనుకూలంగా మార్చుకోవడం, దుబ్బాకలో ఎన్నో ఏళ్ళు తెరాసకు నమ్మిన బంటుగా ఉన్న చెరుకు కుటుంబం తమకు టిక్కెట్లు దక్కలేదనే కారణంగా కారు దిగిపోవడం, కేంద్రంలోఉన్న జాతీయ పార్టీ అవలంభిస్తున్న విధానాలైన దేశభక్తి, ప్రాచీన సంస్కృతి హిందుత్వ నినాదాలు, యువతలో వస్తున్నా నూతన జీవనశైలి విధానాలు, గులాబీ కంచుకోటైన సిద్దిపేటలో తమ జెండా ఎగురవేసినట్లటే ప్రజలలో ప్రభుత్వంపై అసంతృప్తి, తమపై ఉన్న అభిమానం అవగతం అవుతుందని, దాంతోపాటుఈ ఎన్నికల్లో విజయం సాదించినట్లయితే తర్వాత రాబోయే ఏమున్సిపల్ ఎన్నికల్లోకూడా అందేదుడుకు తనంతోముందుకెళ్లాలని ఆలోచిస్తూ తెరాస ప్రభుత్వం పతనానికి దుబ్బాకె పునాది అవుతుందని ఇలామొదలైన ప్రత్యక్ష పరోక్ష అంశాలు వివిధ ప్రతిపక్ష పార్టీలలో నూతన ఉత్సాహన్నీ నింపుతూ ఎన్నికల ప్రచారంలో దుమ్మురేపేలా ప్రోత్సహిస్తున్నాయి.ఇక అధికార పార్టీ విషయానికి వస్తే 2014 నుండి తెరాస ప్రభుత్వం ఒక్క ఉద్యోగ కల్పన విషయాన్ని మినహాయిస్తే,రైతుల విషయంలో, పరిశ్రమలో స్థాపన విషయంలో సంక్షేమ పథకాలు అమలు విషయంలో ఆర్థిక అభివృద్ధి సాధించే విషయంలో ఎంతో పారదర్శకంగా ముందుకు వెళ్తోంది. అందుకే ఎన్నిక ఏదైనా గెలుపు తమదేనని ధీమా వ్యక్తంచేస్తూ ప్రచారం చేస్తున్నది. అందుకు నిదర్శనంగా రాష్ట్ర వ్యాప్తంగా గత 2014 నుండి ఇలాంటి ఎన్నికలు జరిగిన అందులో మెజారిటీ స్థానాలను ప్రజలు ప్రభుత్వానికే కట్టబెట్టాయి. అంతేకాకుండా ఈ దుబ్బాక ఎన్నికల్లో ఇప్పటికే దాదాపు 10 గ్రామాలు ఏకగ్రీవంగా తెరాసకె మద్దతు పలికారు. ప్రభుత్వం మరియు ఇతరు మీడియా సంస్థలు నిర్వహించిన సర్వేలు మొత్తం దాదాపు అధికార పార్టీకే అనుకూలంగా ఉన్నాయి.ఈ అంశాలన్నీ అధికార పార్టీకి కొండంత అండను అందిస్తూ ప్రోత్సహిస్తున్నాయనే చెప్పాలి.ఇకపోతే ఈ ఉపఎన్నికల్లో ఏ పార్టీకి చెందిన అభ్యర్థి గెలిచారు, ఎవరు ఓడారు అన్న విషయం పక్కనపెడితే . ఈ ఎన్నికల్లో పాల్గొంటున్న పార్టీలు ఒక విషయాన్ని గమనించాలి. ఎన్నికలు అంటేనే గెలుపోటములు సహజం గెలుపు అనేది ఎంత ప్రతిష్ఠగా భావిస్తున్నారో అంతే చిత్తశుద్ధితో దుబ్బాక అభివృద్ధికై పాటుపడుతూ రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా నిష్పక్షపాతంగా అందరికి సమాన న్యాయాన్ని చేకూర్చుతూ, ప్రజాసంక్షేమానికి పాటుపడాలని కోరుకుంటూ చూద్దాం దుబ్బాక నూతన అధిపతి ఎవరబ్బా అని.......!

# కరోనా నేపథ్యంలో.. స్కూళ్లలో తగ్గిన పిల్లల నమోదు



కరోనా మహమ్మారి వల్ల దేశవ్యాప్తంగా విద్యాసంస్థలు మూసివేసిన నేపథ్యంలో విద్యార్థుల చదువులు కష్టంగా మారింది. దేశంలో విద్యా వ్యవస్థను మెరుగుపరిచే లక్ష్యంతో నిర్వహించే యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్(ఏఎస్ఈఆర్) సర్వే కరోనా నేపథ్యంలో భారతదేశంలో పాఠశాల స్థాయి విద్యాస్థితిని తన తాజా అధ్యయనం ద్వారా తెలిపింది. ఏఎస్ఈఆర్ ఈ రిపోర్టు కోసం మొట్టమొదటిసారిగా ఫోన్ ఆధారంగా సర్వే చేయడం జరిగింది. వార్షిక స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ (ఏఎస్ఈఆర్) ప్రకారం, 2018లో 6-10 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో స్కూళ్లలో నమోదు కాని పిల్లలు 1.8 శాతంగా ఉందని ఈ సర్వేలో వెల్లడైంది. 6-10 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో పాఠశాలల్లో నమోదు కాని విద్యార్థుల నిష్పత్తి 2018తో పోలిస్తే 2020లో గణనీయంగా పెరిగింది. దీనికి ప్రధానంగా కోవిడ్-19 మహమ్మారి కారణంగా పాఠశాలలు మూసివేయడమే, చాలా మంది చిన్న పిల్లలు ఇంకా ఒకటవ తరగతిలో ప్రవేశం పొందలేదని ఈ సర్వే ద్వారా వెల్లడయ్యింది. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేసుకున్న బాలుర నిష్పత్తి 2018లో 62.8 శాతం నుంచి 2020 నాటికి 66.4 శాతానికి పెరిగింది. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన బాలికల నిష్పత్తి ఇదే కాలంలో 70 శాతం నుంచి 73 శాతానికి పెరిగింది. సర్వేకు ముందు వారంలో కేవలం మూడో వంతు మంది పిల్లలు తమ టీచర్ల నుంచి మెటీరియల్ స్వంతంగా అందుకున్నప్పటికీ, చాలామంది పిల్లలు, అంటే 70.2 శాతం మంది, ఆ వారంలో ఏదో ఒక విధమైన అభ్యసన కార్యకలాపాలు చేస్తున్నారు. ఈ కార్యకలాపాలను ప్రైవేట్ ట్యూటర్లు మరియు కుటుంబ సభ్యులు స్వయంగా, స్కూళ్ల నుంచి అందుకున్న వాటికి అదనంగా పంచుకున్నట్లుగా సర్వేలో తేలింది. ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రైవేట్ పాఠశాలల్లో ఈ కార్యకలాపాలు చేస్తున్న పిల్లల నిష్పత్తి కూడా సమానంగా ఉంది. అయితే, ప్రైవేటు పాఠశాలల్లోని పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వారి కంటే ఆన్లైన్ వనరులను ఎక్కువగా పొందుతున్నారని సర్వే తేల్చింది. ఈ ఏడాది సెప్టెంబరులో ఈ సర్వే నిర్వహించారు. దేశవ్యాప్తంగా పాఠశాలలను మూసివేసిన ఆరు నెలలకు విద్యార్థులపై ఈ అధ్యయనం చేశారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కోసం పాఠశాలలు ప్రవేశపెట్టిన ఆన్లైన్, వీడియో తరగతుల వల్ల ఎంత మేరకు ఉపయోగం ఉందో తెలుసుకునేందుకు ఈ అధ్యయనం నిర్వహించారు. అన్ని రాష్ట్రాల్లోనూ సర్వే మొత్తం 26 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాల్లో సర్వే చేశారు. ఇది మొత్తం 52,227 గృహాలు మరియు 5 నుంచి 16 సంవత్సరాల వయస్సు గల 59,251 మంది పిల్లలు, అలాగే ప్రాథమిక విద్యను అందించే 8,963 ప్రభుత్వ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు లేదా ప్రధానోపాధ్యాయుల నుంచి సమాచారం సేకరించింది. విద్యార్థులు పాఠ్య పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌ను సేకరించడానికి వాట్సాప్ ఎంతగానో ఉపయోగపడిందని సర్వే ద్వారా తెలుస్తోంది. పాఠశాలల్లో నమోదు చేసుకున్న పిల్లల్లో మూడింట ఒక వంతు మంది మాత్రమే ఈ సంవత్సరం సెప్టెంబర్ వరకు ఉపాధ్యాయుల నుంచి కొన్ని రకాల పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్ వంటివి పొందారని సర్వేలో వెల్లడైంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులందరికీ మెటీరియల్ పంపడానికి వాట్సాప్‌నే ఎక్కువగా ఉపయోగిస్తున్నారని నివేదిక పేర్కొంది. పాఠ్య పుస్తకాలు, వర్క్‌షీట్లు, వీడియోలు, రికార్డెడ్ లెక్చర్స్ వంటి వాటిని పిల్లలు పాఠశాలల నుంచి ఫోన్ ద్వారా లేదా వ్యక్తుల ద్వారా సేకరించారా లేదా అనే అంశంపై ఏఎస్ఈఆర్ దృష్టి సారించింది. 2020 సెప్టెంబరులో సర్వే చేయడానికి ముందు ఒక వారానికి సంబంధించిన వివరాలను సేకరించి సర్వే చేశారు. స్కూళ్లలో నమోదు చేసుకున్న పిల్లల్లో మూడింట ఒకవంతు మంది మాత్రమే ఉపాధ్యాయుల నుంచి కొన్ని రకాల లెర్నింగ్ మెటీరియల్, యాక్టివిటీలను పొందారు. చిన్న తరగతుల కంటే పెద్ద తరగతుల్లో, అది కూడా ప్రభుత్వ పాఠశాలలతో పోలిస్తే ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల్లో ఈ శాతం ఎక్కువ అని ఏఎస్ఈఆర్ తెలిపింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల అనే తేడాలు లేకుండా స్టడీ మెటీరియల్‌ను చేరవేయడానికి వాట్సాప్‌ను ఎక్కువగా వాడుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల్లో 87.2 శాతం, ప్రభుత్వ పాఠశాలల్లో 67.3 శాతం మంది ఇందుకు వాట్సాప్‌ను వాడుతున్నారని నివేదిక పేర్కొంది. పిల్లలందరిలో పావు వంతు కంటే తక్కువ మందికి మాత్రమే స్టడీ మెటీరియల్ అందిన రాష్ట్రాలను సర్వేలో గుర్తించారు. ఈ జాబితాలో రాజస్థాన్ (21.5%), ఉత్తర ప్రదేశ్ (21%), బీహార్ ఉన్నాయి. విద్యార్థుల కుటుంబాల్లో పెద్దగా చదువుకోని వారు, స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ వంటి సదుపాయాలు లేని వారు పాఠాలు నేర్చుకోవడంలో వెనుకబడ్డారని సర్వే తెలిపింది. ప్రభుత్వ పాఠశాలల్లో 31.8 శాతం మంది విద్యార్థులు ఉపాధ్యాయులను కలిసి నేరుగా పాఠ్య పుస్తకాలు, స్టడీ మెటీరియల్ తీసుకున్నారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల్లో 11.5 శాతం మంది ఉపాధ్యాయుల నుంచి వాటిని సేకరించారు. మెజారిటీ పాఠశాలలు వారికి ఎలాంటి పాఠ్య పుస్తకాలు, అభ్యాసాలు పంపట్లేదని విద్యార్థులు చెప్పారు. వీరిలో 68.1 శాతం మంది పాఠశాలు స్టడీ మెటీరియల్ పంపట్లేదని, 11.0 శాతం మంది ఇంటర్నెట్ సదుపాయం లేకపోవడం వల్ల పాఠ్యాంశాలను యాక్సెస్ చేయలేకపోతున్నామని, సుమారు 24.3% మంది స్మార్ట్‌ఫోన్లు లేకపోవడం వల్ల మెటీరియల్‌ను యాక్సెస్ చేయలేకపోతున్నామని చెప్పారు. మరో ఐదు శాతం మంది కనెక్టివిటీ సమస్యలను ఎదుర్కొన్నారు. విద్యార్థులకు డిజిటల్ కంటెంట్‌ను అందించేందుకు వివిధ పద్ధతులను ప్రయత్నిస్తున్నారు. భవిష్యత్తు అవసరాల కోసం డిజిటల్ కంటెంట్, డెలివరీని మెరుగుపరచడానికి ఏమేం అవసరం అనే వాటిపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ఏఎస్ఈఆర్ ప్రకటించింది.

– వాసిలి సురేష్
9494615360

# చరిత్రను తిరగ రాసే ప్రయత్నమా!

భారత దేశ ప్రాచీన చరిత్రను అధ్యయనం చేయడానికి భారత ప్రభుత్వం నియమించిన కమిటీ...మేధావులు, రాజకీయ నాయకుల నుండి విమర్శలను ఎదుర్కొంటున్నది. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ఎజెండాపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అక్టోబర్ 14, 2014న ప్రధాని నరేంద్ర మోడీ వినాయకుడికి సంబంధించిన ప్లాస్టిక్ సర్జరీ గురించి అశాస్త్రీయమైన ప్రకటన చేశారు. 'మనం మహాభారతంలో కర్ణుడి గురించి చదివే ఉన్నాము. మనం లోతుగా ఆలోచించినట్లయితే మహాభారతంలో కర్ణుడు, తన తల్లి గర్భం నుండి జన్మించలేదని గ్రహిస్తాం. దీనర్థమేమంటే జన్యు శాస్త్రం ఆనాడే ఉన్నదని భావించాలి. అందువల్ల కర్ణుడు తన తల్లి గర్భం వెలుపల పుట్టి ఉంటాడు. అదేవిధంగా మనం గణేష్‌ను పూజిస్తాము'. మోడీ ముంబాయిలో వైద్య బృందంతో మాట్లాడుతూ, ఆనాడే ఒక ప్లాస్టిక్ సర్జన్ ఉండి ఉంటాడని, మానవుని శరీరంపై ఏనుగు తలను అమర్చి ప్లాస్టిక్ సర్జరీని ఆనాడే చేసి వుండవచ్చని చెప్పుకొచ్చారు. ఆనాటి నుండి చరిత్రకు, పురాణాలకు మధ్య ఉన్న వ్యత్యాసం మసకబారి పోయింది. తరచుగా చరిత్రను తిరగ రాసే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.చరిత్రకు, పురావస్తు శాస్త్రానికి మధ్య ఉన్న అస్పష్టతను తొలగించేందుకు, భారతీయ సంస్కృతిని అధ్యయనం చేసేందుకు ఒక కమిటీని ప్రకటించారు. పర్యాటక మరియు సాంస్కృతిక శాఖామంత్రి ప్రహ్లాద్ పటేల్ లోక్‌సభలో రాతపూర్వక సమాధానం ఇస్తూ, భారతీయ సంస్కృతి పుట్టుక, పరిణామం గురించి సమగ్రమైన అధ్యయనం చేసేందుకు 16 మందితో ఒక కమిటీని నియమించినట్లు తెలిపారు. ఆ కమిటీ 12000 సంవత్సరాల నుండి నేటి వరకు ప్రపంచం లోని ఇతర సంస్కృతులతో సమన్వయం చేసేందుకు కృషి చేస్తుందని తెలియజేశారు. నియమించిన కమిటీలో కె.ఎన్. దీక్షిత్ (భారత పురావస్తు సొసైటీ అధ్యక్షులు, న్యూ ఢిల్లీ), ఆర్.ఎస్.బిక్ష్ట్ (ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ జాయింట్ డైరెక్టర్ జనరల్), బి.ఆర్.మణి (ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్ జనరల్), ప్రొ।। సంతోష్ శుక్ల (జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ సంస్కృతి ప్రత్యేక అధ్యయన కేంద్రం), రమేష్ కుమార్ పాండే (లాల్ బహదూర్ శాస్త్రి రాష్ట్రీయ సంస్కృతి విద్యాపీఠం), ప్రొ।। పి.ఎన్.శాస్త్రి (రాష్ట్రీయ సంస్కృతి సంస్థాన్ వైస్ ఛాన్సలర్), ఎం.ఆర్.శర్మ (సంఘ్ మార్గ్ వరల్డ్ బ్రాహ్మిణ్ ఫెడరేషన్ ఛైర్మన్),...తదితరులు కమిటీ సభ్యులుగా ఉన్నారు.దక్షిణ భారతదేశం నుండి ఒక్క ప్రతినిధిని కూడా నియమించకపోవడం ద్రవిడ సంస్కృతి ప్రాముఖ్యతను విస్మరించినట్లే అవుతుంది. కమిటీలో ఒక్క మహిళా ప్రతినిధి కూడా లేరు. అల్ప సంఖ్యాక వర్గాలైన ముస్లిం, క్రిష్టియన్, సిక్కుల నుండి ఒక్క ప్రతినిధిని కూడా కమిటీలో భాగస్వాములను చేయలేదు. పాలకవర్గం వివక్షతో కూడిన 'ఒకే దేశం, ఒకే సంస్కృతి, ఒకే మతం' అనే విభజిత ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకు వెళ్తూ, భారత దేశ బహుళత్వాన్ని, భిన్నత్వాన్ని విస్మరిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి.ప్రముఖ రాజనీతి శాస్త్రవేత్త నీరా ఛందోక్ "రీ రైటింగ్ ప్లూరలిజం" అనే తన రచనలో భారత దేశంలో సాంస్కృతిక వైవిధ్యాన్ని పంచుకున్న విధానాన్ని ఆకర్షణీయంగా చర్చించారు. ఆమె ఇంకా ఇలా చెప్పారు. "ప్రభుత్వ విధానాన్ని బట్టి సంస్కృతి యొక్క అర్థం ఆధారపడి ఉంటుంది. అసలు కమిటీ ఏర్పడింది భారతీయ సంస్కృతిని అధ్యయనం చేయడానికా? లేక హిందూ సంస్కృతిని అధ్యయనం చేయడానికా? అనేది ప్రశ్న. ఇది సమస్యాత్మకమైన వ్యవహారం. ప్రధానంగా ఆధారాలతో చరిత్రను అధ్యయనం చేయని వ్యక్తుల వల్ల, బోర్డులో అనుభవం ఉన్న చరిత్రకారులు లేకుండా వాస్తవ చరిత్ర రచన సాధ్యపడదు. 'ఒకే దేశం, ఒకే సంస్కృతి' అనేది ఒక అహంకార పూరితమైన భావన. నష్టం కలిగేందుకు అవకాశమున్న, సాహసంతో కూడిన వ్యవహారమది. భిన్న సంస్కృతులు, భిన్న మతాల సమాహారం మన దేశం. మన ప్రజలను అదే విధంగా ఎందుకు ఉంచకూడదు? కమిటీలో ఒక్క మహిళ కూడా లేకపోవడం, దక్షిణ భారతదేశం నుండి మైనారిటీల నుండి ప్రతినిధులు లేకపోవడం అనేది చర్చించ వలసిన అంశం. లౌకికతత్వమనే భావన మరొకసారి వైఫల్యం చెందినట్లు అనిపిస్తుంది". ప్రొఫెసర్ రొమిల్లా థాపర్ మాట్లాడుతూ కమిటీ గురించి ప్రభుత్వం నుండి గాని లేదా అధికారిక సంస్థ నుండి గాని తనకు ఎలాంటి సమాచారం లేదని అన్నారు. ప్రసిద్ధ చరిత్రకారుడు డి.ఎన్.ఝా కూడా "నేను వార్తా పత్రికల ద్వారానే తెలుసుకున్నాను. గమనించిన దాన్ని బట్టి కమిటీలో నియమించబడిన వ్యక్తులు సమతుల్యతను పాటించే వారు కాకపోగా, మితవాద భావనలను, భారతదేశ సనాతన ధర్మాలను ప్రోత్సహించే వ్యక్తులుగా ఉన్నారు. వారు ఉనికిలో లేని 'హిందూ' ఇండియాను కీర్తించడం కోసమే ఉపకరిస్తారు". అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి చెందిన ప్రసిద్ధ చరిత్రకారుడు సయ్యద్ అలీ నదీమ్, కమిటీ కూర్పును ప్రశ్నించారు. ఆయన మాటల్లోనే క్లుప్తంగా, "ప్రభుత్వం అధ్యయనం కోసం కమిటీ ముందుంచిన తేదీలు సమస్యాత్మకమైనవి. ఆనాడు మనం మనుగడలో ఉన్నామో లేదో కూడా ఎవరికీ తెలియదు. చరిత్రకారులకు కూడా స్పష్టత లేని కాలాన్ని గూర్చి వీరు అధ్యయనం చేస్తారట! అంతేకాక కమిటీలో కొన్ని అనుమానితుల పేర్లున్నాయి. దళిత, ముస్లింలను మినహాయించినా, అర్హత కలిగిన వారు గాని, వివాద రహితులు, నిపుణులు గానీ ఈ కమిటీలో లేరు. వారంతా వివాదాస్పదమైన వ్యక్తులే. వారంతా సమతుల్యత లేని ఏకపక్ష జ్ఞానం కల్గినవారే. బి.ఆర్.మణి కావొచ్చు. మరెవరైనా కావొచ్చు. వారంతా ప్రత్యేకమైన ఆలోచనా దృక్పథం కలవారే. అందువల్లనే వారు కమిటీలో ఉండగలిగారు. ఒక పక్షాన్ని సమర్థించే వారు తప్ప మరొకటి కాదు". ప్రొ।। మఖన్‌లాల్ ను కమిటీలో నియమించడానికి గల కారణాలను ప్రొఫెసర్ రజ్వీ స్పష్టం చేశారు. వాజ్‌పేయి ప్రభుత్వంలో, మురళీ మనోహర్ జోషి మానవ వనరుల శాఖామంత్రిగా ఉన్నప్పుడు, ప్రొ।। మఖన్ లాల్ చరిత్ర పాఠ్య పుస్తకాలను తిరగ రాసే బాధ్యతను స్వీకరించారు. మైనారిటీలు గానీ, దళితులు గాని కమిటీలో లేరు. ప్రధానంగా పురావస్తు శాస్త్రజ్ఞులు మాత్రమే ఉన్నారు. ఎవరు చరిత్రకారులు? వారికి ఉన్న అర్హత ఏమిటి? ప్రొ।। మఖన్ లాల్ విషయానికి వచ్చేసరికి, జోషి మంత్రిగా ఉన్న సమయంలో యన్.సి.ఇ.ఆర్.టి పాఠ్య పుస్తకాలను తిరిగి రాయడంలో పేర్కొన దగినవాడు. అంతకంటే అతనిని గురించి చెప్పుకోదగినదేమీ లేదు.అనేక మంది విద్యావేత్తల అభిప్రాయంలో, తమ పార్టీ భావజాలాన్ని ముందుకు తీసుకుపోవడానికే, ఈ కమిటీని ఏర్పాటు చేశారనే భావన ఉంది. పార్టీ విభేదాలతో సంబంధం లేకుండా పార్లమెంటు సభ్యులు తమ అభ్యంతరాన్ని తెలియజేస్తూ, కమిటీని రద్దు చేయవలసినదిగా రాష్ట్రపతిని కోరారు. 16 మంది అధ్యయన బృందంలో భారతదేశ సామాజిక వైవిధ్యం ప్రతిబింబించడం లేదని వీరు తమ వినతి పత్రంలో రాష్ట్రపతికి తెలియజేశారు. దక్షిణ భారతీయులుగాని, ఈశాన్య భారతం దేశం నుండి, మైనారిటీలు, దళితులు, మహిళల నుండి ప్రాధినిధ్యం లేదని పేర్కొన్నారు. పైన పేర్కొన్న కమిటీలో ఉన్న మెజారిటీ సభ్యులు నిర్దిష్టమైన సామాజిక బృందాలకు చెందిన వారుగా ఉన్నారు. భారతీయ సమాజం లోని ఆధిపత్య కులాలకు మాత్రమే ప్రాతినిధ్యం కల్పించారని లేఖలో పేర్కొన్నారు. కమిటీలో దక్షిణ భారత దేశానికి చెందిన పరిశోధకులు లేరు. కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడిన, ఘన చరిత్ర గల ప్రాచీన తమిళ భాషకు సంబంధించిన పరిశోధకులకు కూడా కమిటీలో స్థానం లేదు. మహిళా సంఘాల నుండి గాని, మైనారిటీ సంస్థల నుండి గానీ ఎలాంటి స్పందన లేదు. అయితే దేశం యొక్క భిన్నత్వాన్ని కమిటీ ప్రతిబింబించలేదు కాబట్టి కమిటీని రద్దు చేయాలని ద్రవిడ ఫోరమ్‌ల ఫెడరేషన్ డిమాండ్ చేసింది.కమిటీ ఏర్పాటు తమకు అనుకూలమైన తమ వర్గాలను సంతోషపరచడానికి తప్ప మరొకటి కాదని జామియా మిలియా ఇస్లామియాకు చెందిన ప్రసిద్ధ చరిత్రకారుడు రిజ్వాన్ ఖైసర్ అన్నారు. ఇది పాత ఆటను కొనసాగించడమే అన్నారు. రఖిగర్హి (హర్యానా, హిస్సార్)లో వెలువడిన తాజా ఫలితాలకు, భిన్నమైన వివరణలు ఇవ్వడానికి సిద్ధపడుతున్నారు. ఇదేకాక అనేక విషయాల్లో కూడా వివిధ రకాలైన వివరణలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఉదాహరణకు అక్బర్ గురించి, తాజ్ మహల్ గురించి కూడా ఇలాంటి వ్యాఖ్యానాలే చేస్తున్నారు. ఇలాంటి చరిత్ర ప్రజల్లో ఎలాంటి నమ్మకాన్ని కల్గించదు. అలాంటి కమిటీ నివేదిక చరిత్రకారుల పరిశీలనకు నిలబడదు. చరిత్రకు సంబంధించి కూడా తాము ఎంతో తీవ్రంగా కృషి చేస్తున్నామని నమ్మించడానికి, ప్రభుత్వం తమ వారికి చెప్పడానికి చేసే ప్రజా సంబంధాల వ్యవహారం మాత్రమే. కమిటీకి ఎలాంటి నిజాయితీతో కూడిన భావాలు లేవని భావిస్తున్నానని చెప్పారు. వారు వాస్తవంగా ముఖ్యమైనదని భావిస్తే ఒక చరిత్రకారుని నియమించి ఉండేవారు.

# జనసంద్రమైన జోడేఘాట్

## అమరవీరునికి ఘన నివాళులు

## హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన): ఆదివాసి ముద్దుబిడ్డ, పోరాటయోధుడు, కొమురం భీం 80 వ జయంతి వేడుకలు శనివారం సంస్కృతి సాంప్రదాయాల తో ఘనంగా నిర్వహించారు. దర్బార్ లేకున్నా ప్రజలు భారీ సంఖ్యలో హాజరుకాగా జోడేఘాట్ జనసంద్రంగా మారింది. రాష్ట్రం నుండి కాకుండా, ఇతర రాష్ట్రాల నుండి ఆదివాసులు, అభిమానులు వేలాది సంఖ్యలో తరలిరావడంతో పోరుగడ్డ పరవశించింది. 25 కోట్లతో నిర్మించిన భీమ్ స్మృతి చిహ్నం, భీమ్ కాంస్య విగ్రహంతో పాటు మ్యూజియంలో ఏర్పాటు చేసిన చిత్రాలు, కళాఖండాలు చూడడానికి జనం ఎగబడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం జోడేఘాట్ భీమ్ వర్ధంతి కి హట్టి నుండి జోడేఘాట్ వరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో కనివిని ఎరుగని రీతిలో రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ ఆరాధ్య దైవమైన కొమురం భీం కు నివాళులు అర్పించారు. ముందుగా కొమురం వారసులు, వంసీయులు, ఆదివాసీలు, సంస్కృతి సాంప్రదాయాల తో, డప్పు వాయిద్యాల మధ్య పూజా కార్యక్రమం నిర్వహించి, అమరవీరుల జెండాలను ఎగురవేశారు. అనంతరం భీం విగ్రహం, సమాధి వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భీం మనుమడు కొమురం సోనే రావు, ఎంపీ సోయం బాబూరావు, జెడ్పి చైర్ పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, ఐటీడీఏ పీవో భవేష్ మిశ్రా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఇన్చార్జి ఎస్పీ సత్యనారాయణ, ఏఎస్పీ సుధీంద్ర, సూరు మనుమడు కుమ్రం పాండు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.







**పోలీసుల భారీ బందోబస్తు**

భీం వర్ధంతి, సంస్కరణ సభ సందర్భంగా తరలివచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొమురం భీం జిల్లా ఎస్పీ వైవియస్ సుధీంద్ర, ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడ, ఇలాంటి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా భారీకేట్ లను ఏర్పాటు చేశారు. వర్ధంతి సభకు వచ్చిన మహిళలు, పురుషులు, విఐపి,పోలీసులు, మీడియాకు ఎక్కడికక్కడ, నీరు, భోజనం, సౌకర్యం ఏర్పాటు చేశారు.

## జోడేఘాట్ లో సఖి సెంటర్ పై అవగాహన




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన): కొమరం భీమ్ 80 వ జయంతిని పురస్కరించుకొని శనివారం జోడేఘాట్ లో సఖి సెంటర్ నిర్వాహకులు అక్కడి ఆదివాసీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం లో భాగంగా స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సఖి నిర్వాహకురాలు సౌజన్య మాట్లాడుతూ సఖి సెంటర్ ద్వారా మహిళల సమస్యలు పరిష్కరించడం పెరుగుతుందని తెలిపారు. మహిళలలకు ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న 181 నెంబర్ కు కాల్ చేసి తెలియజేయాలని తెలిపారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆత్రం సక్కు తో పోస్టర్ల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సఖి సభ్యులు శ్రీనిధి, స్వాతి,బాబురావు,ప్రవీణ్, పాల్గొన్నారు.

## స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి



మధిర, అక్టోబర్ 31 (ప్రజాపాలన) :మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు ఉక్కు మహిళ దివంగత మాజీ ప్రధాని, లిస్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతిలి సందర్భంగా మండల అధ్యక్షులు సూరంసెట్టి కిశోర్. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, అనంతరం మాట్లాడుతూస్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ, ఈ దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన గొప్ప మహిళ అని, భారతదేశానికి, మరియు కాంగ్రెస్ పార్టీకి ఆమె లేని లోటు, ఎవరూ పూడ్చలేనిది అని, ఆమె ఆశయాల సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో , బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేణు, మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్లు మునుగోటి వెంకటేశ్వర్లు, మధిర మండల ఎస్సి సెల్ అధ్యక్షులు, దా రా బాలరాజు, మండల యూత్ అధ్యక్షులు అద్దంకి రవి కుమార్,, మాజీ సర్పంచులు కర్నాటి రామారావు, హరిబాబు , , టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జహంగీర్, ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షులు షేక్ బాజీ, మండల సేవాదళ్ అధ్యక్షులు అదురీ శీను,, అంబర్ పేట రామారావు, జింకల కోటేశ్వరరావు, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలారం చక్రి , మొదలగు వారు పాల్గొన్నారు.

# కరోనా నివారణ అవగాహన సదస్సు

భద్రాద్రికొత్తగూడెం, ప్రజాపాలన :బూర్గంపహాడ్ కేంద్రంలో చలికాలం లో కోవిడ్ 19 పట్ల అప్రమత్తంగా ఉండాలని తహాశీల్దార్ కిషోర్ శనివారం నాడుజిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ బూర్గంపాడుమండల సమాఖ్య వారు ఏర్పాటు చేసిన కరోనా నియంత్రణకు చలికాలం లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఐసిడియస్ హెల్త్ అండ్ మెడికల్ సెర్ప్ శాఖల సమన్వయ సమావేశంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న తహశీల్దార్ కిషోర్ ఈ క్రింది విధంగా తెలియజేశారు చేశారు. కరోనా వైరస్పై రోజుకొకరు కొత్త విషయంతో ముందుకొచ్చి జనాలను ఇంకా భయపెట్టిస్తున్నారు.. ఇప్పటికే కరోనా విలయతాండవాన్ని చూసి జడుసుకుంటుంటే చలికాలంలో వైరస్తో మరింత ప్రమాదం ఉందని ఆయన చెప్పుకొచ్చారు. చలికాలంలో ఎందుకు తీవ్రంగా ఉంటుందన్నదానికి కొన్ని కారణాలు చెప్పారాయన. చలికాలంలో ప్రజలంతా ఎక్కువగా ఇళ్లల్లోనే ఉంటారని, భౌతికదూరాన్ని పాటించరని అందుకే కరోనా ముప్పు ఎక్కువగా ఉన్నదని, ఇప్పటికే మాస్కులు ధరించడం, భౌతిక దూరం పాటించడం వంటివాటిపై విసుగు చెంది ఉన్నారని, ఇకపై నిబంధనలను పాటిస్తారన్న కరోనా నిబంధనలను కచ్చితగా పాటించడమే దృష్టిలో ఉంచుకొని కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఒక్కరు విధిగా మాస్క్ లు ధరించలని, భౌతిక దూరం పాటించాలని, తరచూ చేతులు సబ్బు తో గానీ సానీటైజర్ తోగానీ శుభ్రం చేసుకోవాలని, అలాగే ప్రజలు గుంపులు గుంపులుగా గుమ్మి కూడవద్దని, తెలియచేశారు. మాస్క్ లు ధరించకుండా బయటకు వచ్చే వారికి భారీ స్థాయి లో జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కోవిడ్ 19 పాజిటివ్ వచ్చిన వారు అధైర్య పడకుండా వైద్య సిబ్బంది సలహాలు సూచనలు పాటించి. హోమ్ ఐసోలేషన్ లో ఉండాలని, సరైన పద్ధతిలో మందులు వాడి మంచి ఆహారం తీసుకున్నట్లైతే కరోనా నుండి త్వరగా కోలుకుని సాధారణ జీవితం గడపొచ్చు అని తెలియ చేశారు. హెచ్ ఈ ఓ రవి మాట్లాడుతు కరోనా ను కట్టడి చేయడం లో ఆశా వర్కర్లు లు అంగన్వాడీ టీచర్లు,క్షేత్ర స్థాయి లో పని చేయాలి అన్నారు. అలాగే కరోనా నివారణకు ప్రతి ఒక్క మెడికల్ సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారని ఈ చలికాలం లో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, స్పైన్ ఫ్లూ తదితర వ్యాధులు సోకకుండ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ముఖ్య%శీ%గా శ్వాసకోశ వ్యాధులు ఉన్నవారికి కూడా కరోనా వైరస్ సోకే అవకాశం ఉండటంతో శీతాకాలం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి ఉంది.




కరోనా వైరస్ సోకిన తరువాత చల్లని వాతావరణం ఉంటే వైరస్ తీవ్రత త్వరగా తగ్గే అవకాశం లేదని దీంతో కరోనా వైరస్ మహమ్మారి వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలు పాటించాలని సూచించారు. సి డిపిఓ ప్రమీల మాట్లాడుతూ కోవిడ్ 19 బారిన పడిన వారు ట్రీట్మెంట్ తో పాటు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని, చిన్న పిల్లలకు,గర్భిణీలు మరియు బాలింతలకు కరోనా పట్ల అవగాహన కల్పించాలని అన్నారు, రాబోయే 3 నెలలు గ్రామ సంఘ సమావేశాలకు ఆశాలు , అంగవాడిలు తప్పని సరిగా హాజరు కావాలి అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తాహాశీల్దార్ కిషోర్,ఏ పి యం నాగార్జున,సి డి పి ఓ ప్రమీల,ఏసిడిపిఓ సీతారాములు, హెచ్ ఈ ఓ రవి,మండల సమాఖ్య అధ్యక్షురాలు భవాని,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,వి ఓ ఏలు, వి ఓ సభ్యులు,సిసిలు రాంబాబు,ఉపేందర్,తులసి, అరుణ,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో వజ్రాభరణాల ప్రదర్శన



మేడిపల్లి, అక్టోబర్ 31 (ప్రజాపాలన) : ప్రపంచంలో అతిపెద్ద జ్యూవలరీ సంస్థ అయినటువంటి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ హబ్సిగూడ షోరూంలో మొదటి వార్షికోత్సవ సందర్భంగా షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ వజ్రాభరణాల ప్రదర్శనలో రోజు ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు మరియు ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నామని, హబ్సిగూడ షోరూంలో మాత్రమే ఈ ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను నవంబర్ 4 వరకు కొనసాగుతుందని షోరూం హెడ్ సోఫీ అహమ్మెద్ తెలిపారు. ఈ పండగ తరుణంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్ అనే ప్రచారం ప్రారంభించామని తెలిపారు. ఇందులో భాగంగా భారత దేశ వ్యాప్తంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అన్ని షోరూంలలో ఒకే ఉత్తమమైన ధర వినియోగదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. వజ్రాల విలువ పై 20% వరకు తగ్గింపు, ఆభరణాల విలువ పై 10% తగ్గింపు,బంగారం బరువుకి సమానమైన వెండిని ఉచితంగా పొందే అవకాశాన్ని వినియోగదారులకి అందిస్తున్నామని అహమ్మెద్ తెలిపారు.

# ఏఐటియుసి శత జయంతి ఉత్సవాలు..




బూర్గంపహాడ్ ప్రజాపాలన ప్రతినిధి:భద్రాద్రికొత్తగూడెం జిల్లా భుర్గంపహాడ్ మండలం పరిధిలోని సారపాక గ్రామంలోఏఐటియుసి ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో కార్మిక శక్తి గర్వపడే విధంగా ఏఐటియుసి ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని సారపాక కాపర్తి భవన్ లో శనివారం ఏఐటియుసి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాపర్తి భవన్ ను లైట్లతో అలంకరించి ఈ ఉత్సవాల సందర్భంగా కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ చేసి కేక్ ను కట్ చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య మాట్లాడుతూ దేశంలోనే మొట్ట మొదట పుట్టిన సంఘం%శీ% ఏఐటియుసి అని బ్రిటిష్ సామ్రాజ్య వాదులు ఎట్టి చాకిరీ చేయిస్తూ ఉంటే 8 గంటల పని దినం కోసం కార్మికులను ఏకతాటిపైకి తీసుకవచ్చి విజయం సాధించిందని, ఏఐటియుసి కి జవహర్ లాల్ నెహ్రూ, లాలాల జపతిరాయ్ లు నాయకత్వం వహించారని ,1920 అక్టోబర్ 31వ తేదీన ముంబై మహానగరంలో పుట్టి ఈనాటి వరకు కార్మికుల యొక్క సమస్యలపై పోరాటాలు చేస్తూ, విజయాలు సాధించిన ఘనత ఏఐటియుసి కే దక్కుతుందని కార్మికుల పక్షాన నిలబడిన ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని కొనియాడారు. పనికి తగిన వేతనం ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇప్పించటంలో, సుదీర్ఘ పోరాటాలు నిర్వహించి, స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న ఘనచరిత్ర ఏఐటియుసికి దక్కిందని అన్నారు. నేటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్మిక సంఘం సభ్యులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, ఐటిసి పిఎస్పీడి అధ్యక్ష కార్యదర్శులు ఇస్రం శ్రీనివాసరావు, కేసుపాక నరసింహారావు, సాజీద్, సిపిఐ మండల కార్యదర్శి రామిరెడ్డి, పేరాల శ్రీను, బిక్షం, సీపీఐ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి సర్దార్ పటేల్ జయంతి వేడుకలు...



జగిత్యాల, అక్టోబర్ 31 (ప్రజపాలన):జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కలెక్టర్ రవి గుగులోత్ డీఆర్వో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ కౌన్సిలర్ వోద్ది శ్రీలత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన బాణావత్ భీముడు

భద్రాద్రికొత్తగూడెం, ప్రజాపాలన అక్టోబర్ 31:మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 36 వ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాణావత్. భీముడు అధ్యక్షతన ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీని స్మరించుకున్నారు. దేశం కోసం ఆమె తన జీవితాన్ని త్యాగం చేసారనే విషయాన్ని మరిచిపోలేమని ఆయన అన్నారు. అనంతరం మండల అధ్యక్షులు బాణావత్. భీముడు మాట్లాడుతూ ఇందిరా గాంధీ రాజకీయ ప్రస్థానంభారత్ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ దంపతులకు 1917, నవంబర్ 19న జన్మించిన ఆమెతండ్రిలాగే చురుగ్గా ఉంటూ రాజకీయాల్లో ప్రవేశించారు. 1966లో అప్పటి ప్రధాని లాల్బహదూర్ శాస్త్రి ఆకస్మిక మరణంతో ప్రధాని పదవిని చేపట్టిన ఆమె మార్చ్ 1977 వరకు ఆ పదవిలో ఉన్నారు. మళ్లీ 1980లో మరోసారి ప్రధాని పదవిని అధిష్టించారు. 1984లో చనిపోయిన వరకూ ప్రధాని పదవిలో ఉన్నారు. 1984 అక్టోబర్ 31న అంగరక్షకుల చేతిలో హత్యగావించబడ్డారు. గుర్తు చేశారు. మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం కోసం కృషి చేయాలని, రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు పార్టీ శ్రేణులు అవిశ్రాంతంగా పనిచేయాలని మండల అధ్యక్షులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బ్యాంకుల జాతీయకరణ, భూసంస్కరణలు చేసినది స్వర్గీయ ఇందిరాగాంధీ అని, నాలుగు దశాబ్దాల క్రితమే గరీబీ హఠావో అని ధైర్యంగా పిలుపునిచ్చి, ఇరవై సూత్రాల కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు జరిపారన్నారు. రిజర్వేషన్లు పటిష్టంగా అమలు పర్చారన్నారు. ఇందిరమ్మ త్యాగాలు ఈ జాతి మర్చిపోదని, యుగ యుగాలుగా మర్చిపోలేరని, ఈ యుగానికే గొప్ప మహిళ ఇందిరాగాంధీ అన్నారు. 34 సంవత్సరాల క్రితం సర్దార్ వల్లభాయి పటేల్ సంస్థానాలను ఏకం చేస్తే, ఈ దేశాన్ని ఒక్కటిగా వుంచాలని వజ్ర సంకల్పంతో పనిచేసిన శక్తికి మారుపేరు, మహాతల్లి ఇందిర అన్నారు. ఈ దేశం కోసం రక్తం ధారపోసిన ఇందిరమ్మ మహనీయురాలి త్యాగనిరతిని గుర్తుచేసుకుంటూ దేశమంతా లక్షల మంది రక్తదానం చేస్తున్నారన్నారు. మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం కోసం పార్టీ శ్రేణులు కృషిచేస్తున్నాయన్నారు. ఇంటింటా కాంగ్రెస్కు అనూహ్యంగా వుందన్నారు. రాహుల్ ప్రధాని కావాలని నూటికి 80 మంది కోరుకుంటున్నారన్నారు. రాహుల్ వస్తేనే ఇందిరమ్మ రాజ్యం, ప్రత్యేక రాజ్యం కావాలన్నా, విభజన హామీలు అమలు కావాలంటే కాంగ్రెస్ను కోరుకుంటున్నారన్నారు. మోదీ పాలనకు చరమ గీతం పాడాలని బాణావత్ భీముడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోళ్ళ ముత్తయ్య,పెంట్లం ఉప సర్పంచ్ తాటి రాంచందర్ ,పెంకే మల్లయ్య, వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు అభిమానుల తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ పరిధిలో సర్దార్ పటేల్ వాల్మీకి జయంతి



జగిత్యాల, అక్టోబరు 31 ((ప్రజపాలన):జగిత్యాల పట్టణం కొత్త బస్టాండ్ చౌరస్తా లో పురాపాలక సంఘం ఆద్వర్యంలో అధికారికంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ సంధర్భంగా ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా సర్ధార్ వల్లభాయి గారి జీవిత చరిత్ర గురించి వారి ఐక్యత మరియు పోరాట గూర్చి దేశం మొత్తం ఏకాం చేసిన ఉక్కు మనిషి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ బోగ శ్రావణి కమిషనర్ మారుతి ప్రసాద్ వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ తెరాస గట్టు సతీష్ కౌన్సిల్ సభ్యులు నాయకులు మున్సిపల్ అధికారులు సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థి ప్రొఫెసర్ నాగేశ్వర్ రావుకే సంపూర్ణ మద్దతు

## జిల్లా సిపిఎం కార్యదర్శి మల్లేశం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 ( ప్రజాపాలన ) :** పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రొఫెసర్ నాగేశ్వరరావుకే సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లేశం తెలిపారు. సిపిఎం వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయబోతున్న నాగేశ్వర్ కు మద్దతు తెలియజేస్తూ శనివారం జిల్లా సన్నాహక సమావేశం సిపిఎం కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి సిపిఎం జిల్లా నాయకులు, కార్యకర్తలు గ్రాడ్యుయేట్స్ హాజరైనారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ ...ఎమ్మెల్సీ నాగేశ్వర్ రావు గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు అనేక సేవలు చేశారని గుర్తు చేశారు. మేధావుల సభకు మేధావులనే పంపించాలని విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా ఇప్పటికే తెరాస, కాంగ్రెస్ , బీజేపి సభ్యులు శాసనమండలిలో ఉన్నారు. కానీ, వారికి రాష్ట్రంలో ఉన్న ప్రజా సమస్యలు కనిపించడం లేదని దెప్పిపొడిచారు. అందుకే ప్రజల తరుపున నిలబడే నాగేశ్వర్ రావుకు మద్దతు ఇవ్వాలని కోరారు. గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన సమయంలో కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. రంగారెడ్డి జిల్లాలో నాగేశ్వర్ శాసనమండలిలో నిలదీయడం వల్లనే ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు మంజూరైనవని అన్నారు. ఇప్పటికే టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ ఎమ్మెల్సీలు శాసనమండలిలో ఉన్నప్పటికీ వారు ఎవరు కూడా ప్రజా సమస్యలు కార్మికుల సమస్యలు ఉద్యోగుల సమస్యలు మాట్లాడకుండా మౌనంగా ఉన్నారని అన్నారు. మళ్ళీ పార్టీలకు ఓటు వేస్తే మరోసారి మనలని మనమే మోసం చేసుకున్నట్లు అవుతుందని అన్నారు. అందు కొరకే ప్రశ్నించే గొంతుక సిపిఎం పార్టీ పిలుపు ఇవ్వడం జరిగింది అన్నారు. 2017 నవంబర్ లోపు డిగ్రీ పూర్తి చేసుకున్న అభ్యర్థులం దరూ కచ్చితంగా నవంబర్ ఆరో తారీకు లోపు ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మైపాల్ ,చంద్రయ్య, శ్రీనివాస్, బుగ్గప్ప, రామకృష్ణ, శీను, వెంకట్ రాముడు ,సుభాష్ ,సుదర్శన్ రవి ,యాదగిరి ,దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక గిరిజనులు బిజెపికి విజయం అంటూ ముందుకు కదిలారు



**బాలాపూర్, ప్రజాపాలన :** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 29వ డివిజన్ కార్పొరేటర్ నీలా రవి నాయక్ దుబ్బాక ఎన్నికల్లో బిజెపి గెలవాలని గిరిజన సమావేశం ఏర్పాటు చేశారు . గడప గడప తిరిగి ఓటర్ కు కేంద్రం నుంచి వస్తున్న నిధులు వివరించారు. అక్కడున్న గిరిజన మహిళలు యువకులు వృద్ధులు అసెంబ్లీలో ప్రశ్నించే గొంతు ఒకటి ఉండాలని ప్రతి ఒక్కరూ బిజెపిని గెలిపించుకుంటామని చెప్పడం జరిగింది. నీల రవి నాయక్ మాట్లాడుతూ.... రఘునందన్ రావు మనందరికీ యువతకు ఆదర్శం గా నిలుస్తూ ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రజలకు అవగాహన తో పాటు దుబ్బాక ప్రజలకు కంపల్సరీ యువతీ యువకులకు మేలు చేస్తారని నమ్మకంతో వచ్చే నెల మూడో తారీకున పూర్తి మెజార్టీతో విజయము మనది అని అన్నారు. ఈ కార్యక్రమం లో దుబ్బాక గిరిజన ప్రజలు మహిళలు యువకులు సైతం అంటూ ముందుకు కదిలారు.

# ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ ప్రజాపాలన న్యూస్ :** మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ గారి 36 వ వర్ధంతి సందర్భంగా బూర్గంపాడు మండలం సారపాక సెంటర్ నందు బూర్గంపాడు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో శ్రీమతి ఇందిరా గాంధీ గారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం సారపాక లోని ఒక హృదయం వృద్ధుల అనాధ ఆశ్రమం నందు వృద్ధులకు పాలు పండ్లు పంచటం జరిగినది. ఈ సందర్భంగా శ్రీమతి ఇందిరా గాంధీ గారి సేవలను కొని ఆడటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, సారపాక టౌన్ అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి , మందా నాగరాజు ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి , పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాపా సురేష్ ,చల్లా వెంకట నారాయణ ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి ఊటుకూరి రవికుమార్ కోట మర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని శ్రీమతి ఇందిరా గాంధీ గారికి ఘనంగా నివాళులర్పించారు.

# డ్రీమ్ సిటీలో నూతనంగా మసీద్ ప్రారంభించిన మంత్రి



**బాలాపూర్, ప్రజాపాలన :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ డివిజన్ పరిధిలోని గ్రీన్ సిటీ లో ముస్లింల ప్రార్థన మందిరాన్ని మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ... మహమ్మద్ ప్రవక్త జయంతి మిలాన్ బి ఉన్‌బినబీ పర్వదినం సందర్భంగా గ్రీన్ సిటీ లో ఫారూఖ్ హాష్మి మసీద్ ఏర్పాటు చేసుకుంటున్నందుకు ముస్లిం సోదరులకు కమిటీ వాళ్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆమె ముస్లిం పెద్దలు మసీద్ కమిటీ వారితో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మహ్మద్ బిన్ అబ్దుల్ రహీంబా నయీమ్ సాహెబ్, తహరిక్ ముస్లిం షబ్బాన్ అధ్యక్షులు మహ్మద్ ముస్తాఖ్ మాలిక్ సాహెబ్ , వెంకటాపురం మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి , మాజీ ఉప సర్పంచి పో రెడ్డి వెంకట్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు బొర్ర మోనీ రోహిణి రమేష్ ముదిరాజ్, పెద్ద బావి ఆనంద్ రెడ్డి, జేనిగ శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిటిసి దశరథ నాయక్, ముస్లిం పెద్దలు మసీద్ కమిటీ యువకులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 36వ వర్ధంతి



**బాలాపూర్, ప్రజాపాలన :** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మీర్పేట్ మున్సిపల్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 36 వ వర్ధంతి ఘనంగా వేడుకలు నిర్వహించారు. గోపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత దేశం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఉక్కు మహిళ భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల తో నివాళులర్పించారు. భారత దేశ ప్రజలు నిరుపేదలకు యావత్ ప్రపంచానికి తెలిసేవిధంగా హృదయాల్లో నిలిచిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ వారి యొక్క తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...



**వలిగొండ, ప్రజాపాలన :** మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ 36 వ వర్ధంతి వేడుకలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య,గ్రామ సర్పంచ్ లలిత శ్రీనివాస్,ఎంపీటీసీలు కుందారపు యశోద కొమురయ్య,పల్లెర్ల భాగ్యమ్మ రాజు,వార్డు మెంబర్లు,నాయకులు కాసుల వెంకన్న, తిరుపతయ్య,బత్తిని రవి, ఎమ్మెల్యే స్వాతి,శేఖర్, సాయి,నగేష్,సుదర్శన్, లింగారెడ్డి,జంగయ్య, బత్తిని రవి,గంజి నారాయణ,ఎండి ఖురిసీదు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం బలపర్చిన అభ్యర్దినే గెలిపించండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ ప్రజాపాలన :** విజయ సారథి రెడ్డి సిపిఎం పార్టీ బలపరిచిన సిపిఐ పార్టీ అభ్యర్థి జయ సారథి రెడ్డి గెలుపు కొరకు ఓట్లు చేర్పించాం అక్టోబర్ 31న బూర్గంపాడు మండల పరిధిలో లక్ష్మం పురం గ్రామం లో ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేపించాము ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలు బతికే పరిస్థితి లేకుండా ధరణి పేరుతో రైతుల్ని నిలువు దోపిడీ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ప్రతిపక్షం అంటూ లేకుండా ఏ పార్టీలో గెలిచినవారు నేనా డబ్బులతో ధనబలంతో వాళ్ల కొండ లోపాలని ఉపయోగించుకొని కొనేస్తున్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం అందువల్ల వామపక్షాల బలపరిచిన అభ్యర్థిని ఎమ్మెల్సీగా గెలిపించాలని ప్రజల వాణి వినిపించాలి అంటే ఆలోచనతో ఎమ్మెల్సీ ఓట్లు వెయ్యాలని కోరుతున్నాం రానున్న కాలంలో నిరుద్యోగం తీవ్రంగా పెరిగిపోయే పరిస్థితులు ఆర్థిక మాన్యం దెబ్బ తినే ప్రమాదం ఉంది విద్య వైద్యం సర్వం మొత్తం కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తున్న పరిస్థితి కనపడుతుంది ఎమ్మెల్సీ పట్టభద్రులు ఆలోచించుకొని వామపక్షాల అభ్యర్థి విజయ సారథి రెడ్డిని గెలిపించాలని ఆలోచన ప్రతి ఒక్కరిలో పట్టభద్రులు ఆలోచించాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గుంటక కృష్ణ , వెంకన్న కోటేశ్వరరావు , బందెల రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ 101వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వలిగొండ, ప్రజాపాలన :** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ దేశంలో ప్రముఖ సంఘం గా కొనసాగుతూ కార్మికులకు రక్షణ కవచంగా ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ 101వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇమ్రాన్ హాజరై ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తూ గత 100 సంవత్సరాలుగా కార్మికులకు రక్షణ కవచంగా ఏఐటియుసి కార్మిక సంఘం పనిచేస్తుందని కొనియాడారు. 1925 అక్టోబర్ 31వ ఆవిర్భవించిన ఏఐటీయూసీ కార్మికుల తరపున రాజీలేని ఉద్యమాలు పోరాటాలు చేస్తూ అనేక కార్మిక చట్టాలు సాధించిన ఘనత ఏఐటీయూసీకి ఆయన పేర్కొన్నారు. ఎన్నో పోరాటా లు చేసి సాధించిన కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసన్తూ కార్మికుల హక్కులను కాలరాస్తూందని విమర్శించారు. పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ దేశ సర్వభమ తత్వాన్ని దెబ్బతీస్తూ తాకట్టు పెడుతుందని ఆరోపించారు. అసంఘటిత కార్మికులకు సంక్షేమ ఏర్పాటు చేయకపోవడం బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిదర్శనమని వారు అన్నారు.ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ పిఎస్ సౌకర్యం కల్పించాలని 50 సంవత్సరాలు దాటిన మూడు వేల పెన్షన్ సౌకర్యం పని భద్రత కల్పించాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే పాక యాదయ్య, పట్టణ కార్యదర్శి నల్వాద్రి రవీందర్,ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి కనక పోయిన ఆంజనేయులు,సి ఐ టి యు సి నాయకులు సోప్పరి వెంకటేశం, నాయకులు ఆదిమూలం రమేష్, నానచర్ల వెంకటేష్, సాయిలు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ కార్యాలయంలో సర్దార్ పటేల్ - వాల్మీకి మహర్షి జయంతి

**జగిత్యాల, అక్టోబర్ 31 (ప్రజపాలన):** జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత వాల్మీకి మహర్షి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని వారి చిత్ర పటాలకు పులా మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏక్తా దివాస్ సందర్భంగా ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. జడ్పీ సీఈఓ శ్రీనివాస్ జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైకుంఠధామంకి దారేది?





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రజా పాలన :** చర్ల మండలంలోని కేశపురం గ్రామపం చాయతీ లోని గుంపెన గూడెం గ్రామంలో తాలిపేరు ఒడ్డున నిర్మిం చిన వైకుంఠధామం నికి దారి కరువైంది. ప్రభుత్వం ఎంతో వ్యయంతో పూర్తి చేసిన వైకుంఠ దాము లోనికి ప్రవేశించడానికి దారి కనబడటం లేదు అనగా గుంపెన గూడెం గ్రామానికి చెందిన ఒక రైతు ఈ యొక్క వైకుంఠధామం నిర్మించిన ప్రదేశం లో టాక్టర్ పెట్టి చుట్టూ మొత్తాన్ని దున్నేసి విత్తనాలు చల్లడం జరిగింది అయితే ఈ నిర్మాణానికి ఒక ఎకరం కేటాయించడం జరిగింది ఈ యొక్క పొలంలో చుట్టూ తీగ వేసి ముఖ ద్వారాన్ని కూడా మూసివేసి ఈ యొక్క వైకుంఠ ద్వారమని మొత్తం కబ్జా చేయడం జరిగింది. దీనిని చూస్తూ ఏమి చేయలేని శూన్యం అధికారులు లాగా పంచాయతీ సెక్రటరీ, చూస్తూ ఉన్నాడు దాని పైన ఎటువంటి చర్యలు తీసుకోకుండా, దున్ని విత్తనాలు పోసే అంతవరకూ అలాగే చూస్తూ ఉన్నారు ఇంత జరిగినా దీనిపైన ఎటువంటి చర్యలు తీసుకోవడం వల్ల మరణించిన వారిని తీసుకు వచ్చినప్పుడు ఏ విధంగా లోనికి వెళ్ళాలి ఒక పది మంది కూడా లింకు లేని పరిస్థితిలో ఈ యొక్క వైకుంఠ దాము ఉన్న పరిస్థితిని మనం గమనించవచ్చు ఈ యొక్క నిర్మాణం చుట్టూ ఉన్న ముళ్ల కంచెను పీకేసి పంచాయతీ వారు పహరి గోడ ను, నిర్మించడం జరిగితే ఇలాంటివి జరగకుండా పాల్పడకుండా చేయవచ్చు అని అక్కడ గ్రామస్తుల ప్రజల ఆందోళన ఇలా ఉన్న చోటికి మరణించిన వారిని ఎలా లోనికి తీసుకుని వెళ్లాలి. గట్టిగా నిలబడడానికి స్థలం లేక పోయే ప్రభుత్వం లెక్క ప్రకారం ఒక ఎకరం భూమి కేటాయించడం జరిగింది అంతవరకూ లేకపాయె అని గ్రామస్తులు వాపోతున్నారు భవిష్యత్తులో ఈ విధంగా కొనసాగితే చాలా కష్టమవుతుంది తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయతీ సెక్రెటరీ తదితర అధికారులకు గ్రామ ప్రజలు ఈ విధంగా తెలియజేస్తున్నారు...

# తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి : వికారాబాద్ ఎంపిఓ నాగరాజు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజాపాలన) :** తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని వికారాబాద్ ఎంపిఓ నాగరాజు పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. శనివారం వికారాబాద్ మండలంలోని గోధుమగూడా, గొట్టిముక్కుల, కామారెడ్డి గూడా, నారాయణపూర్ మరియు పాతూరు గ్రామపంచాయతీలలో తడి పొడి చెత్త వేరు చేయించడం అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిఓ మాట్లాడుతూ.. ఇంటి దగ్గర చెత్తను సేకరించేటప్పుడే తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని తెలిపారు. తడి చెత్తను కంపోస్ట్ షెడ్ సమీపంలో ఆరబెట్టేటట్లు వేయాలని పేర్కొన్నారు. ఆరిన తడి చెత్తను కంపోస్ట్ షెడ్డులో వేయాలన్నారు. ఇలా రెండు రోజులకు ఒకసారి చొప్పున ఆరిన చెత్తను షెడ్డులో వేయాలన్నారు. షెడ్డులో వేసిన పొడిచెత్తను జెర్రెలు 90 రోజుల తరువాత సేంద్రియ ఎరువుగా తయారు చేస్తాయని వివరించారు. తయారైన వర్మీ కంపోస్ట్ ఎరువు పంటలకు బలవర్ధకంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు అనిత సత్తయ్యగౌడ్, పట్లే వేంకటేశ్వర్లు ముదిరాజ్, సామల పురుషోత్తం రెడ్డి, ప్రత్యేకాధికారి నాగరాజు, దొడ్ల లలిత నర్సింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు స్వాతి, రాంరెడ్డి, శిల్ప, వేంకటేశం, సుహాసినిలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## దివంగత కేంద్రమంత్రి రామ్ విలాస్ పాశ్వాన్‌కి శ్రద్ధాంజలి



**మధిర, అక్టోబర్ 31, ప్రజాపాలన :** మధిర ఎస్సీ కాలని లో దళిత సేన వ్యవస్థాపకజాతీయ అధ్యక్షుడు , ఆహార భద్రత, పౌర సరఫరాల మరియు వినియోదారుల వ్యవహారాలకేంద్ర మంత్రి శ్రీ రామ్ విలాస్ పాశ్వాన్ గారి కి శ్రద్ధాంజలి ఘటించారు స్థానిక మధిర ఎస్సీ కాలని లో, గద్ద ల కోటే శ్వరరావు దళిత సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు భద్రాద్రి కొత్తూడెం జిల్లా ఇంఛార్జి, గద్ద ల ప్రకాశరావు, టీడీపీ, గద్ద ల స్వామి, టీ ఆర్ ఎస్. గద్దల ప్రకాష్ నాని టీఆర్ఎస్, చేకూరి బాబురావు, గద్ద ల చిన్న స్వామి టీ ఆర్ ఎస్, గద్ద ల ఆనందరావు టీ డీ పీ, పాపట్లా రమేష్, బీ జేపి టౌన్ అధ్యక్షుడు,గురింద పల్లి చిన్న, మడిపల్లి బాబు , ఏడవల్లి నాగభూషణం టీ డీ పీ. పూల దండలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, ఈ సందర్భంలో గద్దల కోటేశ్వరరావు దళిత సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంఛార్జి మాట్లాడుతూ రామ్ విలాస్ పాశ్వాన్ గారు దళితులకు చేసిన సేవల గురించి వివరించినా రు, అదే విధంగా వారు కేంద్ర మంత్రి గా చేసిన శాఖలను తెలియ చేసినారు, వారు అన్నీ పార్టీల ప్రధానమంత్రుల వద్ద కేంద్రమంత్రి గా చేసినారు. ఈ విధంగా వారు మాట్లాడుతూ కొంచెం సేపు మౌనపఠనం వహించారు వారికి ఆత్మశాంతి కలగాలని పూలదండలు వేసి శ్రద్ధ ఆంజిలి ఘటించారు,

## మడుపల్లిలో హరితహారం



**మధిర, అక్టోబర్ 31, ప్రజాపాలన :** ఈరోజు మధిర మున్సిపాలిటీ పరిధిలో మడు పల్లి గ్రామంలో 6వ విడుత హరితహారం కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ వైస్-చైర్మన్ విద్యాలత, 6వ వార్డు కౌన్సిలర్ తొగరు వరలక్ష్మి, 7వ వార్డు కౌన్సిలర్ మేడి కొండ కళ్యాణి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో 6వ వార్డు తెరాస ఇంచార్జి తొగరు ఓంకార్ గారు, 7వ వార్డు తెరాస ఇంచార్జి మేడికొండ. కిరణ్ గారు తెరాస నాయకులు పీట్ల పుల్లా రావు గారు, అమృత రావు గారు తదితరులు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వంగవీడులో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



**మధిర, అక్టోబర్ 31, ప్రజాపాలన :** మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో శనివారం సర్పంచ్ బొగ్గులు పద్మావతి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశములో విలీనం చేసిన ఘన త సర్దార్ వల్లభాయ్ పటేల్కు దక్కుతుందన్నారు. ఇంగ్లాండులో బారిష్టరు పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో ముఖ్య పాత్ర పోషించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, రూరల్ ఎస్ఐ రమేష్ కుమార్, ఈ జి ఎస్ ఏ పి ఓ జానకి రామ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, వంగవీడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |


# గ్రామాల సంపూర్ణ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 1 (ప్రజాపాలన) :** గ్రామాల సంపూర్ణ అభివృద్ధే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. శనివారం వికారాబాద్ నియోజ కవర్గంలోని ధారూర్ మండలానికి చెందిన తరిగోపుల గ్రామంలో కేరెల్లి పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి నాగారం వరకు రూ. 8 కోట్ల 65 లక్షలతో బిటి రహదారి నిర్మాణ పనులకు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎంపి డాక్టర్ రంజిత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మంత్రి మాట్లాడుతూ... గ్రామీణ రవాణా వ్యవస్థతో ప్రజల ఆర్థిక అభివృద్ధికి సంబంధాలు ఎంతగానో ముడిపడి ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై ఎంతో మంది గులాబీ గూటికి చేరుతున్నారన్నారు. సంక్షేమాన్ని అభివృద్ధిని సమపాళ్ళుగా పరుగులు పెట్టిస్తోన్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుం దని కొనియాడారు. ఈ కార్యక్రమం లో జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపిపి విజయలక్ష్మి, జడ్పిటిసి సుజాత, స్థానిక సర్పంచ్ విశాల, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రాములు, పిఏసిఎస్ ఛైర్మన్లు సత్యనారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు శుభప్రద్ పటేల్, హఫీజ్, టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి, రైతు బందు అధ్యక్షులు రాంరెడ్డి, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ రాజు నాయక్, వైస్ ఎంపిపి విజయ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాజు గుప్త, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 1 (ప్రజాపాలన) :** వాల్మీకి రచించి బోధించిన ధర్మాలను పాటిస్తూ ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సూచించారు. శనివారం వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వాల్మీకి జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజానికి ధర్మ అధర్మాలను, సత్య అసత్యాలను వివరించిన వాల్మీకి ఆశయాన్ని గుర్తు చేశారు. 24,000 శ్లోకాలు, ఏడు కాండములతో మానవాళికి "రామాయణం" అనే అద్భుతమైన మహాకావ్యాన్ని రచించడం ద్వారా ఆదర్శవంతమైన జీవితం గడపడానికి, సమాజ శ్రేయస్సుకు అవసరమైన నియమాలను మనకు తెలియచేసిన మహర్షికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పౌసుమీ బసు, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పలత, వికారాబాద్ మునిసిపల్ కమిషనేర్ భోగేశ్వర్లు, వికారాబాద్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పట్టణ కోశాధికారి లక్ష్మణ్, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, మల్లేపల్లి నవీన్ కుమార్, సుధాంషు కిరణ్ పటేల్, చందర్ నాయక్, నాయకులు శ్రీనివాస్, సుభాన్ రెడ్డి, ఇతర ఉద్యోగసిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాదానం కంటే మించిన దానం లేదు

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజాపాలన) :** విద్యాదానం కంటే మించిన దానం మరొకటి లేదని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. శనివారం జిల్లా పరిధిలో గల మోమిన్‌పేట్ మండలానికి చెందిన చంద్రాయన్ పల్లి గ్రామంలో 2 కోట్ల 5 లక్షల వ్యయంతో కేజిబివి భవన నిర్మాణానికి తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎంపి డాక్టర్ రంజిత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.. డబ్బు ఎంత వాడితే అంత ఖర్చవుతుందని, ఎంత చదివితే అంత విజ్ఞానం పెంపొందుతుందని తెలిపారు. అందుకే విద్యాదానం మహాదానమని కొనియాడారు. బాలికల విద్య ఇప్పటికీ ఎంతో ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలల సంఖ్యను పెంచి బాలికల విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసిఆర్ విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా రెసిడెన్షియల్ విద్యావిధానాన్ని పటిష్ఠం చేయడం ద్వారా డ్రాపవుట్లు ఘనణీయంగా తగ్గాయని తెలియజేశారు.

**సబ్బండ కులాలకు అండగా తెలంగాణ సర్కార్ :**

వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్ పేట్ మండలంలో గల నందివాగు చెరువులో శనివారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖమంత్రి సబితాఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లు చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంపి డాక్టర్ జి.రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... ఉచిత చేప పిల్లల పంపిణీతో మత్స్యకారులకు ఉపాధితో పాటు తెలంగాణకు ఆదాయం సమకూరుతుందన్నారు. మత్స్యసంపద మత్స్యకారులకు ఆర్థిక సంపదతో పాటు తెలంగాణ ప్రజలకు ఆరోగ్య సంపదనిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో దూరదృష్టితో ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఈ డ బ్ల్యూ ఐ డి సి చైర్మన్ నాగేందర్ గౌడ్, జడ్పీవైస్ చైర్మన్ విజయ్ కుమార్, మోమిన్ పేట్ మండల పరిషత్ అద్యక్షురాలు వసంత వెంకట్, డిఈఒ రేణుకాదేవి, పిఏసిఎస్ చెర్మన్లు అంజి రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాసన్ పల్లి నర్సింహా రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మెడికల్ ఎంట్రన్స్ (నీట్-2020)లో మిలీనియం హైస్కూల్ పూర్వ విద్యార్థుల జయకేతనం





**మధిర, అక్టోబర్ 31, ప్రజాపాలన :** కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం విడుదల చేసిన వైద్య విద్య ప్రవేశపరీక్ష(నీట్) రాష్ట్ర స్థాయి ర్యాంకులలో 10వ తరగతి వరకు మధిర మిలీనియం హైస్కూల్ లో చదివిన కె.శ్రావణి 593 మార్కులతో 507 ర్యాంక్, వెంకట సాయి 517 మార్కులతో 1884 ర్యాంక్ సాధించారు. త్వరలో జరుగనున్న కౌన్సెలింగ్ ద్వారా %వీదీదూ% లో చేరనున్నారు. లాంగ్ టర్మ్ కోచింగ్ లతో సైతం సాధ్యం కాని ఫలితాలను తమ విద్యార్థులు ఇంటర్మీడియట్ తోనే సాధించడం పట్ల పాఠశాల డైరెక్టర్ కొలగాని శ్రీనివాసరావు సంతోషాన్ని, అభినందనలను తెలియజేసారు. ఈ విద్యార్థులు ఇద్దరూ 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలలో సైతం 10/10 సాధించారు.

## కులరహిత సమాజమే శ్రీరామ రక్ష

### సిద్దలూరు సర్పంచ్ బంటు ఆంజనేయులు ముదిరాజ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 1 (ప్రజాపాలన) :** కులరహిత సమాజ నిర్మాణమే నేటి సమాజానికి శ్రీరామ రక్ష అని సిద్దులూరు గ్రామ సర్పంచ్ బంటు ఆంజనేయులు ముదిరాజ్ గుర్తు చేశారు. శనివారం జిల్లా పరిధిలోని వికారాబాద్ మండలానికి చెందిన సిద్దులూరు గ్రామంలో మానవ హక్కుల సమావేశం ఆర్ఐ మోహన్, గ్రామ సర్పంచ్ బంటు ఆంజనేయులు ముదిరాజ్, పంచాయతీ కార్యదర్శి మునిరొద్దిన్ సమక్షంలో జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సర్పంచ్ మాట్లాడుతూ.. చేతికి ఐదు వేళ్ళు సమానంగా లేకపోయినా కలిసి కట్టుగా పని చేస్తున్నట్లే గ్రామంలోని అన్ని వర్గాలు, కులాలు కలిసికట్టుగా, సమన్వయంతో గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. గ్రామ ప్రజలు పండుగలు, కార్యక్రమాలను సామూహికంగా నిర్వహించుకుంటేనే మన ఊరు మిగతా ఊర్లన్నింటికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. గ్రామంలో ఏ వార్డులోనైనా అభివృద్ధి పనులు జరుగకపోతే వెంటనే నా దృష్టికి తేవాలని సూచించారు. ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పుంతలు తొక్కిద్దామని హితవు పలికారు. పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దుబ్బాక ఇంటింటి ప్రచార పర్వంలో వికారాబాద్ బిజెపి శాఖ




వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 1 ( ప్రజాపాలన ) : దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలుపోటములు ఓటరు దేవుళ్ళు నిర్ణయిస్తారు. ఓటర్లను టిఆర్ఎస్ శ్రేణులు ఏ విధంగా మభ్యపెడుతున్నదీ వికారాబాద్ బిజెపి కార్యకర్తలు జాతీయ కౌన్సిల్ మెంబర్ న్యాయవాది కోకట్ మాధవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ ఇంచార్జ్ కోటిగారి శివరాజ్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు వివేకానందరెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పు రాజేందర్ రెడ్డి, నియోజకవర్గం అధికార ప్రతినిధి బుస్స శ్రీకాంత్, మల్లేష్ యాదవ్, నరేందర్ రెడ్డిలు కళ్ళకు కట్టినట్లు వివరిస్తూ ఓటర్లను చైతన్యపరుస్తున్నారు. శనివారం చేగుంట మండల కేంద్రం, వడియారు గ్రామాలలో ఇల్లిల్లు తిరుగుతూ కరపత్రాలను ఇస్తూ కమలం గుర్తుకే ఓటెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు తూర్పు రాజేందర్ రెడ్డి ప్రజాపాలన తో మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థి రఘునందన్ రావు గుణగణాలను, నీతి, నిజాయతీ, కార్యదీక్షను ప్రతి ఓటరుకు అర్థమయ్యే విధంగా వివరిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వమే ప్రవేశపెడుతున్నట్లు కేసిఆర్ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని దెప్పిపొడిచారు. ఉన్నత వర్గాల నిరుపేదలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం బిల్లు పాస్ చేసి అమలు చేస్తుంటే, తెలంగాణలో మాత్రం ఆ బిల్లు ఊసే లేదన్నారు. టిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థికి ఏమి మాట్లాడాలో తెలియని వ్యక్తి అసెంబ్లీలో ఈ నియోజక వర్గం సమస్యల గురించి మాట్లాడుతుందా అని ఓటర్లను ప్రశ్నించారు. మాటలు చేతలకయ సాధ్యమయ్యే హామీలను మాత్రమే ఇవ్వాలని పేర్కొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ, ప్రజా పాలన :** మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామంలో మరణించిన బట్టు లక్ష్మి కుటుంబాన్ని తుమ్మల యుగంధర్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి సంజయ్ వీరారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

# పవర్‌స్టార్‌కి ధీటుగా నిలబడే స్టార్ ఎవరు...?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇటీవలే సాగర్ కె.చంద్ర దర్శకత్వంలో ఓ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. పీడీవీ ప్రసాద్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇది మలయాళ 'అయ్యప్పనుమ్ కోషియమ్' సినిమాకు తెలుగు రీమేక్ అని తెలుస్తోంది. బిజూ మీనన్ – పృథ్వీరాజ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా అద్భుత విజయం సాధించింది. అక్కడ బిజూ మీనన్ పోషించిన శక్తిమంతమైన పోలీస్ ఆఫీసర్ పాత్రలో పవన్ నటించనున్నాడు. అయితే ఇప్పుడు పృథ్వీరాజ్ రోల్ ఎవరు పోషిస్తారనేది ఆసక్తికరంగా మారింది. 'అయ్యప్పనుమ్? కోశియుమ్?' కథ ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే ఇగోల కారణంగా వాళ్ళ జీవితాల్లో ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో ఉంటుంది. ఇద్దరివి కూడా ఒకరిపై ఒకరు పై చేయి సాధించడానికి ధీటుగా నిలబడే పాత్రలు. అందులోనూ ఇద్దరూ ఒకరిపై ఒకరు తలపడే సన్నివేశాలు చాలానే ఉంటాయి. ఇప్పుడు తెలుగులో పవన్ కళ్యాణ్ ఒక హీరోగా నటిస్తుండగా.. ఆయనకు ధీటుగా నిలబడే మరో హీరో కోసం మేకర్స్ ప్రయత్నాలు చేస్తున్నారు. ముందుగా ఆ రోల్ లో దగ్గుబాటి రానా నటించనున్నాడని వార్తలు వచ్చాయి. అయితే రానా నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదని తెలుస్తోంది. ఇదే క్రమంలో యువ హీరో నితిన్ 'కోశి' పాత్రలో నటించడానికి ఆసక్తి కనబరుస్తున్నారని సమాచారం. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో ఇప్పటికే వరుస సినిమాలు చేస్తూ వస్తున్న నితిన్.. ఇప్పుడు తన ఫేవరేట్ హీరో సినిమాలో అవకాశం వస్తే నటించడానికి సిద్ధంగా ఉన్నాడట. అలానే కన్నడ స్టార్ హీరో కిచ్చ సుదీప్ ని ఈ పాత్ర కోసం పరిశీలిస్తున్నట్లు ఫిలిం సర్కిల్స్‌లో టాక్ నడుస్తోంది. అయితే లేటెస్టుగా మెగా మేనల్లుడు సాయి ధరమ్? తేజ్? కూడా ఈ పాత్ర పోషించాలని ఆశ పడుతున్నాడట. మరి మేకర్స్ వీరిలోఎవరిని కోషీ పాత్ర కోసం ఎంచుకుంటారో చూడాలి.

## పుష్ప.. బన్నితో పోటీపడాలనే ఇంత కసిగా శ్రమిస్తోందా?



నేటితరం నాయికలకు అందం ఆరోగ్యంపై శ్రద్ధ అంతా ఇంతా కాదు. తీరైన రూపంతో ఇతర భామలకు పోటీనివ్వాలన్న తపన మరీ ఎక్కువ. ఇలియానా.. కరీనా.. దిశాపటానీ వీళ్లంతా బాలీవుడ్ లో పర్ఫెక్ట్ ఫిట్ లుక్ తో ఆకట్టుకుంటుంటే ... ఇటీవల సౌత్ భామలు ఏమాత్రం తగ్గడం లేదు. మునుపటిలా బొద్దుగా కనిపించేందుకు అస్సలు ఇష్టపడడం లేదు. స్లిమ్ గా సంథింగ్ స్పెషల్‌గా కనిపించేందుకు నిరంతరం జిమ్ముల్లో శ్రమిస్తున్నారు. టాలీవుడ్‌లో సమంత ఈ విషయంలో అందరికంటే ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ఇప్పుడు అదే బాటలో అందాల రష్మిక మందన ఫిట్నెస్ గోల్స్ తో దూసుకుపోతోంది. వరుసగా అగ్ర హీరోల ఆఫర్లు అందుకుంటున్న ఈ బ్యూటీ ఎందులోనే తగ్గడం లేదు. ఫిట్నెస్ కోసం రష్మిక మందన్న కఠోరంగానే శ్రమిస్తోంది. తరచూ జిమ్ లో తన వర్కౌట్లకు సంబంధించిన అనేక ఫోటోలు.. వీడియోలను తన సోషల్ మీడియా పేజీలలో పోస్ట్ చేస్తోంది. తాజాగా రష్మిక షేర్ చేసిన ఓ ఇన్ స్టా వీడియో ఆమె అభిమానులను ఆశ్చర్యపరిచింది. వీడియోలో రష్మిక మందన్న జిమ్ లో బరువులు ఎత్తుతూ హార్డ్ వర్క్ చేస్తోంది. అంతగా హెవీవెయిట్లను అప్రయత్నంగా అలా ఎత్తేస్తోంది. రష్మికలో అంత అపారమైన శక్తి ఉందా? అని ఆశ్చర్యపోయేలా చేస్తోంది ఈ వీడియో. అసలే అల్లు అర్జున్ లాంటి కండల హీరో సరసన నటిస్తోంది. అందుకేనా ఇంత పంతంతో కసిగా వర్కవుట్లు చేస్తోంది? అంటూ ఫ్యాన్స్ ఒకటే గుసగుసలు స్టార్ట్ చేశారు. పుష్పలో బన్నితో పోటీపడుతూ.. ఫిట్ గా కనిపించే ప్రయత్నమే ఇది. మునుపటితో పోలిస్తే.. సన్నజాజి తీగలాగా రష్మిక మేకోవర్ షాకివ్వబోతోందన్నమాట.

## బుల్లితెరపై టాప్ 10 హాట్ యాంకర్స్



బుల్లి తెరపై యాంకర్ల తీరు మారిపోయింది. ఎంతగా ప్రోగ్రామ్ ని మాటతీరుతో రక్తికట్టిస్తే అంత క్రేజ్ అన్నది నిన్నటి మాట.. ఎంతగా హాట్‌లుక్స్‌తో ఆసాంతం హొయలు పోతూ టీఆర్పీ గుంజడం ఎలా అన్నదే నేటి ఫార్ములా. యంగ్ యాంకరమ్మలు ఎంత హాట్ గా కనిపిస్తే అంతగా ఫాలోయింగ్ పెరుగుతోందన్న గుసగుసా వేడెక్కిస్తోంది మరి. వీవర్స్ కి కనువిందు వీనుల విందు రెండూ ఇంపార్టెంట్. రెండు రకాలుగానూ రంజింప చేస్తే ఆ ప్రోగ్రామ్ అంత పాపులర్ అవుతుంది. ఇదే ఫార్ములాని అప్లయ్ చేస్తూ బుల్లితెరపై రచ్చ చేస్తున్నారు పలువురు ట్యాలెంటెడ్ హాట్ యాంకర్స్. టాలీవుడ్ లో టక్కు టమార గజకర్ణ గోకర్ణ విద్యలెన్నో ప్రదర్శిస్తూ లైమ్ లైట్ లో నిలవాలని చిన్న పాటి గ్లామర్ యుద్ధం చేస్తున్నారు. ఈ రేసులో ముందు వరుసలో నిలుస్తున్న యాంకరమ్మలు అనసూయ. ఆ తర్వాత శ్రీముఖి– రష్మీ గౌతమ్– భానుశ్రీ– విష్ణు ప్రియ– మంజూష ఇలా పలువురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ప్రోగ్రామ్ లైవ్ లో థైషోస్‌కి వెనకాడని నైజం నేటితరం యాంకర్లకు ఉందని నిరూపిస్తున్నారు మరి. హాటెస్ట్ డ్రెస్ అప్పీల్ వీళ్ల ప్రత్యేకత. వీవర్స్ కి ఐఫీస్టా షోని మలచాలని ప్రయత్నంలో భాగమే ఇదంతా. అందుకే ఆ స్థాయిలోనే కాస్ట్యూమ్స్ డిజైన్ చేయడం ఈ అందగత్తెల ప్రత్యేకత. ఇక సీనియర్ బ్యూటీ శ్యామల గ్లామర్ షోతో పాటు ట్రెడిషనల్ లుక్ లోనూ హీట్ పెంచుతూ ఫాలోయింగ్ కొనసాగిస్తోంది. ఈ విషయంలో ముందు వరుసలో నిలుస్తున్న హాటెస్ట్ యాంకర్ అనసూయ. కాస్ట్యూమ్స్ ఎంత హాట్ గా వుంటే అంత ఛార్జ్ చేస్తుందట. ఒక్కో ప్రోగ్రామ్ కు అనసూయ 2 లక్షలు ఛార్జ్ చేస్తున్నట్టు తెలిసింది. ఇక ఆ తరువాత రేసులో వుంది రష్మీ గౌతమ్. సారీలో వున్నా.. మరే డ్రెస్ లో వున్నా హాట్ నెస్ ని మాత్రం కంటిన్యూ చేస్తూ వుంటోంది. ఎపిసోడ్ వైజ్ ఛార్జీల మోతతో ఈ భామలంతా బాగానే ఆర్జిస్తున్నారన్న సమాచారం ఉంది. రష్మీ ఎపిసోడ్ కి ఛార్జ్ చేస్తున్న మొత్తం లక్ష 50 నుంచి లక్ష 75 వేలు.. ఇక శ్రీముఖి గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఇంతకు ముందు ఎపిసోడ్‌కి 35 వేలు మాత్రమే తీసుకునే శ్రీముఖి ప్రస్తుతం బాగానే డిమాండ్ చేస్తోందట. శ్యామల కూడా భారీగానే డిమాండ్ చేస్తోంది. పెళ్లై పిల్లలున్నా గ్లామర్ డోస్‌ని మాత్రం తగ్గించడం లేదు ఈ బ్యూటీ.

## కూల్ అండ్ స్టైలిష్ లుక్‌లో శర్వా...!




యువ హీరో శర్వానంద్ చిన్న చిన్న పాత్రలతో సినీ కెరీర్ స్టార్ చేసి ప్రస్తుతం హీరోగా టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ క్రమంలో 'గమ్యం' 'ప్రస్థానం' 'అందరి బంధువయా' 'రన్ రాజా రన్' 'మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు' 'ఎక్స్‌ప్రెస్ రాజా' 'శతమానం భవతి' 'మహానుభావుడు' సినిమాలతో వర్సటైల్ యాక్టర్ గా పేరు తెచ్చుకున్నాడు. హిట్ ఫ్లాపులతో సంబంధం లేకుండా విభిన్నమైన చిత్రాలను విలక్షణమైన పాత్రలను ఎంపిక చేసుకుంటూ కెరీర్ ని పర్ఫెక్ట్ గా ప్లాన్ చేసుకుంటున్నాడు. 'పడి పడి లేచే మనసు' 'రణ రంగం' 'జాను' చిత్రాలు ఆశించిన స్థాయిలో ఆకట్టుకోకపోవడంతో ఈసారి సాలిడ్ హిట్ హిట్ కొట్టాలని కసితో వర్క్ చేస్తున్నాడు. తాజాగా ఓ ఫోటోషూట్ చేసిన శర్వానంద్.. ట్విట్టర్ వేదికగా ఫోటోలను షేర్ చేశాడు. శర్వానంద్ ఈ ఫోటోలలో కూల్ అండ్ స్టైలిష్ గా కనిపిస్తున్నాడు. ట్రెండీ అవుట్ ఫిట్స్ ధరించి లావిష్ లుక్ లో ఉన్న శర్వా ఫోటోలను ఫ్యాన్స్ సోషల్ మీడియాలలో షేర్ చేస్తున్నారు. శర్వా ప్రస్తుతం బి. కిషోర్ రెడ్డి అనే డెబ్యూ డైరెక్టర్ తో 'శ్రీకారం' సినిమా చేస్తున్నాడు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్ లో రామ్ ఆచంట – గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్న ఈ మూవీ షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఇదే క్రమంలో ఎస్.ఆర్ ప్రభు నిర్మాణంలో శ్రీ కార్తీక్ దర్శకత్వంలో ఓ తెలుగు తమిళ ద్విభాషా చిత్రం చేస్తున్నాడు. వీటితో పాటు అజయ్ భూపతి దర్శకత్వంలో 'మహాసముద్రం' చిత్రాన్ని ప్రకటించాడు. ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సుంకర రామబ్రహ్మం నిర్మించనున్న ఈ సినిమాలో బొమ్మరిల్లు సిద్దార్థ్ కూడా నటించనున్నాడు. ఇటీవల కిశోర్ తిరుమల దర్శకత్వంలో 'ఆడాళ్లు మీకు జోహార్లు' అనే చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించాడు. ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నారు. ఇలా వరుస సినిమాలు లైన్లో పెడుతూ దూసుకు పోతున్నాడు శర్వానంద్.

## ఈసారి అరియానా గ్రాఫ్ పడిపోతూ ఉంది



తెలుగు బిగ్ బాస్ సీజన్ 4 లో ఉన్న కంటెస్టెంట్స్ చిత్రీ విచిత్రంగా కనిపిస్తున్నారు. వారు ఒక్కోసారి ఒక్కో విధంగా ప్రవర్తిస్తున్నారు. కొన్ని సార్లు వారిని చూస్తే వావ్ ఇంత మంచి వారికి సపోర్ట్ చేయాలి అన్నట్లుగా అనిపిస్తుంది. వారినే కొన్ని సందర్భాల్లో చూస్తే అబ్బే ఇన్ని రోజులు వీరికి ఎలా వేశాం అనిపిస్తుంది. అలా హౌస్ లోని ప్రతి ఒక్కరు కూడా తమపై అభిమానులకు ఉన్న అభిప్రాయంను మార్చేసుకుంటున్నారు. ఈ వారం ఒకరు పర్వాలేదు అనుకుంటే తదుపరి వారం వారి విషయంలోనే ప్రేక్షకులు విసుగు పడే పరిస్థితి వస్తుంది. మొదటి రెండు వారాలు ఈ పిల్ల ఏంట్రా బాబోయ్ అనిపించిన అరియానా మూడవ వారం నుండి గత వారం వరకు బలమైన కంటెస్టెంట్ అనిపించింది. ఆమె ఫిజికల్ టాస్క్ లు మరియు ఇతర టాస్క్ లు అన్నింట్లో కూడా చాలా యాక్టివ్ గా ఉంటుంది. గేమ్ పై చాలా ఫోకస్ తో ఉంది అనిపించింది. కాని ఈ వారంలో ఆమె ప్రవర్తన ఏమాత్రం సరిగా లేదు. ఆమె పదే పదే గొడవ పడటం. చిన్న విషయాలకు అవతలి వారిపై అరవడం చేస్తుంది. అవతలి వారు మాట్లాడేందుకు ప్రయత్నించినా కూడా ఆసక్తి చూపించకుండా అక్కడ నుండి వెళ్లి పోవడం చేస్తుంది. దాంతో ఆమెపై ఇన్ని రోజులు ఉన్న అభిప్రాయం తగ్గిపోతుంది.మొన్నటి వరకు అరియానా టాప్ 5 లో ఉంటుందని చాలా మంది అనుకున్నారు. కాని ఈ వారం సేవ్ అయినా రాబోయే రెండు మూడు వారాల్లోనే ఆమె బయటకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి అంటూ నెటిజన్స్ విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికి అయినా అరియానా కాస్త అతి తగ్గించుకుని తాను ఎలా ఉంటుందో అలాగే ఉంటే మళ్లీ అభిమానులు ఆమెకు మద్దతుగా నిలిచే అవకాశం ఉంది. అలా కాదంటే ఆమెకు ఎలిమినేషన్ తప్పదు అనిపిస్తుందంటూ బిగ్ బాస్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## తెలుగమ్మాయిలకు మెగా ఆఫర్ బావుందే!



మెగా హీరోల సినిమాల్లో తెలుగమ్మాయిలకు ఆఫర్ అంటే ఆషామాషీనా? ప్రస్తుతం అందుబాటులో ఉన్న తెలుగు ట్యాలెంటును ఎంకరేజ్ చేసేందుకు ఆ కాంపౌండ్ ప్రయత్నం ప్రశంసించదగినదే. ఇంతకుముందు దేవరకొండతో బన్ని వాసు– అరవింద్ టాకీస్‌వాలా నిర్మించి తెలుగమ్మాయి ప్రియాంక జవాల్కర్ కి అవకాశం ఇచ్చారు. ఆ అమ్మడికి బన్ని సినిమాలోనే ఛాన్స్ అంటూ ప్రచారమైంది. ప్రియాంక ఎస్.ఆర్ కళ్యాణమంటపం అనే చిత్రంలోనూ నటిస్తోంది. తాజాగా మరో తెలుగమ్మాయికి మెగా కాంపౌండ్ లో ఛాన్స్ దక్కింది. సుప్రీం హీరో సాయి తేజ్ ప్రస్తుతం దేవా కట్టా దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసినదే. సోలో బ్రతుకే తర్వాత మూవీ ఇదే.

ఇది ప్రస్థానంలా ఎమోషనల్ గా సాగే పొలిటికల్ డ్రామా అని తెలిసింది. షూటింగ్ గత కొన్ని రోజులుగా హైదరాబాద్ లో జరుగుతోంది.

ప్రతిభావంతులైన యువ తమిళ అందం నివేదా పెథురాజ్ ఈ చిత్రంలో ప్రధాన నాయిక కాగా తెలుగమ్మాయికి ఛాన్స్ దక్కిందన్న ప్రచారం వేడెక్కిస్తోంది. తెలుగు నటుడు రాజేష్ వారసురాలు ఐశ్వర్య రాజేష్ ఈ మూవీకి సంతకం చేసినట్లు తాజాగా వెల్లడైంది.

అయితే ఐశ్వర్యను నివేథ స్థానంలో తీసుకున్నారా? లేక రెండో హీరోయినా? అన్నది తేలాల్సి ఉంది. అలాగే మెగా మూవీలో మరో తెలుగమ్మాయి ఈషా రెబ్బాకు ఆఫర్ దక్కిందన్న ప్రచారం కూడా వేడెక్కించింది. అయితే దానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. అఖిల్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ లోనూ ఈషా రెబ్బా నటిస్తోంది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989